ANDHRA JYOTI, Vijayawada Regd No H 545

121054

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. న. పై.	పోస్టుద్వారా రు. న. పై.
ఒక మాసానికి	3 75	4 25
మూడు మాసాలకు	11-25	12 75
ఆరు మాసాలకు	22 50	25 50
సంవత్సరానికి	45-00	50 00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం 334, విజయవాడ 2

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 8 సంచిక 240 | విజయవాడ, మార్చి 2, 1968 శనివారం | 6 పేజీలు 12 పైసలు

Public Telephone 3343 A. F

గ్రామ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరాకు విశేష ప్రాధాన్యం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వివరణ

లోకంతీరు

"తెలుగు జ్ఞాపకం లేదని దిగులు పడకండి ప్రభుత్వం ఏమిచ్చిందిగా ; పెద్ద బాలశిక్ష కొనుక్కువస్తే ఉగాదిలోగా మీకు తెలుగు నేర్పే పూచీ నాది."

వచ్చే ఏడాదిలో మొత్తం రాష్ట్రంలో 30 వేల పంపుసెట్లకు సౌకర్యం

పంచాయతీ సమితుల ద్వారా పవర్ పంపిణీకి ఏర్పాట్లుచేస్తామని విద్యుచ్ఛక్తిశాఖ పద్దును అసెంబ్లిలో ప్రతిపాదిస్తూ వెల్లడి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) హైదరాబాద్ మార్చి 1— రాష్ట్రంలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలను అమలుపరచే నిమిత్తం 1968-69వ సంవత్సరానికి అయిదుకోట రూపాయలను కేటాయించినట్లు నేడు అసెంబ్లీలో విద్యుచ్ఛక్తి శాఖ డిమాండును చర్చకుపెడుతూ ముఖ్యమంత్రి ప్రకటించారు.

వచ్చే సంవత్సరంలో 30 వేల అగ్రికల్చరల్ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఇతర రకాల పరిశ్రమల సంఖ్యను కూడా అధికం చేయాలని ఆయన చెప్పారు.

1968 69 వ సంవత్సరానికి మొత్తం 6 54 00 700 రూపాయల మేరకు అర్జును ముజూరు చేయాలని కోరుతూ ఆయన విద్యుచ్ఛక్తి డిమాండును ప్రతిపాదించారు.

1961 వ సంవత్సరంలో రాష్ట్రం తీవ్రమైన విద్యుచ్ఛక్తి కొరతకు లోనైనదని ప్రస్తుతం ఆ స్థితి మెరుగుపడిందని ఆయన చెప్పారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి వనరులను వినియోగించుకోవడంలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ అధికంగా వున్న విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే ఆర్థికాభివృద్ధికి కూడా వుపయోగపడాలని ఆకాంక్షిస్తున్నామని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

పంచాయతీ సమితులకు ఒకే మొత్తంగా విద్యుచ్ఛక్తిని పంపిణీ చేయడానికి బోర్డు నిర్ణయించిందని ఆయన చెప్పారు.

సమితులు విద్యుచ్ఛక్తిని పంపిణీ చేసి గ్రామీణ ప్రజలకు వ్యాప్తి చేయాలని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి దుర్వినియోగాన్ని, అపహరణను నివారించడానికి సమితులే తగు జాగ్రత్తలు తీసుకోగలవని ముఖ్యమంత్రి వివరించారు.

విద్యుచ్ఛక్తి పంపిణీలో కొంత లాభాన్ని ఆర్జించడానికి కూడా సమితులకు అవకాశం వుంటుందని ఆయన అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణకు పైలట్ కోపరేటివ్ స్కీము

ప్రయోగాత్మకమైన సహకార గ్రామీణ విద్యుదీకరణ పథకాన్ని నిర్వహించడానికి కేంద్రం ఎన్నుకొందిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ పథకం అమలులోకి వచ్చినప్పుడు వివిధ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి వినియోగదారుల సహకార సంఘాలు ఏర్పడగలవని అవి ఆర్థికాభివృద్ధికి విద్యుచ్ఛక్తిని వినియోగించడానికి కృషి చేస్తాయని అమెరికా పద్ధతిలో ఈ స్కీము అమలు జరగగలదని గ్రామీణ విద్యుదీకరణకు ఈ పథకం దోహదకారి కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు విద్యుత్ బోర్డు నిర్ణయించిన పద్ధతి ప్రకారం ఇప్పటివరకు 83 తాలూకాల్ని విద్యుదీకరణ జరిగిన తాలూకాలుగా ... మిగిలిన 17 తాలూకాల్ని వచ్చే సంవత్సరం పూర్తి చేయగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

కొత్తగూడెం వాజెకు

కొత్తగూడెం ... నాలుగవ ప్రణాళికలో ... 25 లక్షల రూపాయలను ప్రత్యేకించినట్లు రామగుండం థర్మల్ స్కీమ్ ... వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభించగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు 250 లక్షలు ఎగువ సీలేరు ప్రాజెక్టుకు 40 లక్షలు ... 100 లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

నాగార్జునసాగర్ కుడికాలువ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, నాగార్జునసాగర్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీములను ... పూర్తి చేయనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి పథకాలపై 1966 67లో 40 ... వచ్చే సంవత్సరం 30 ... పెట్టుబడి పెట్టడానికి ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

1970 71 నాటికి 784 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరం కాగలదని ... వేసినట్లు ఆయన చెప్పారు.

ఈ అవసరాలను తీర్చుకోవడానికి నాగార్జునసాగర్ వద్ద జోరే స్కీమును అమలు పరచాలని కొత్తగూడెం స్టేషన్‌లో అదనపు సెట్లను ఏర్పాటు చేయాలని ... రామగుండం ... విస్తరణ పథకాన్ని నిర్వ...

(మిగతా 4 వ పేజీలో)

అసెంబ్లీలో ఛలోక్తులు

హైదరాబాద్ మార్చి 1— విద్యామంత్రి రాఘవులు ... నాకు తెలుగు రాదని ...

శ్రీమతి రెడ్డి ... మీకు తెలుగు రాదండి నా ముఖం చూసి ...

... ఇంకా పెదబాల శిక్ష ...

భాషా తీర్మానంలోని అసమానతల తొలగింపు

ఆమోదయోగ్యమైన పరిష్కార సాధనకు వివిధ పార్టీల నాయకులతో చర్చలు

లోకసభలో ప్రశ్నోత్తరాల సందర్భంలో కేంద్ర హోంమంత్రి శ్రీ వై బి చావన్ వెల్లడి

న్యూఢిల్లీ మార్చి 1— కేంద్ర ప్రభుత్వ సర్వీసులలోకి ఎవరిని తీసుకోవడం విషయంలో పార్లమెంటు ఆమోదించిన భాషాతీర్మానంలో "అసమానత అవకాశం వుందని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై బి చావన్ నేడు లోకసభలో అంగీకరించారు.

ఈ సమస్యను గురించి రాజకీయ పక్షాల నాయకులతో చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం సాధించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనికూడా శ్రీ చావన్ చెప్పారు.

శ్రీ కందప్పన్ అడిగిన ప్రశ్నకు శ్రీ చావన్ జవాబు చెబుతూ కేంద్ర ప్రభుత్వోద్యోగాల ... విషయంలో పార్లమెంటు ఆమోదించిన భాషాతీర్మానంలో "అసమానత వుందనే భావం దేశంలో కలిగిందని అన్నారు.

"ఈ విషయాన్ని నేను అంగీకరిస్తున్నాను దానిని సవరించవలసి వుంటుంది" అని శ్రీ చావన్ అన్నారు.

భాషా సమస్యను పరిష్కరించడంలో కేంద్రం దృఢమైన వైఖరి అవలంబించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎదుర్కొనవలసివచ్చే ఇబ్బందులను తగ్గించవచ్చునని శ్రీ కందప్పన్ అన్నారు.

శ్రీ చావన్ జవాబు చెబుతూ కేంద్రం లేదా రాష్ట్రాల వైఫల్యం ... అని తాను ఎప్పుడూ అనలేదని అన్నారు.

చిక్కు సమస్యలకు పరిష్కారమార్గం కనుగొనడం కేంద్రం, రాష్ట్రాల బాధ్యత అని ఆయన అన్నారు.

శ్రీ కె ఎన్ గుప్త అడిగిన ప్రశ్నకు శ్రీ చావన్ జవాబు చెబుతూ కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ... ఆరోపణను అంగీకరించనని అన్నారు.

ఈ ఆరోపణ వాస్తవం కాదు ఈ సమస్య విషయంలో వ్యవహరించడంలో కొన్ని సందర్భాలలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ... ఆధారంగా వ్యవహరించి వుంటాయి.

శాంతి భద్రతల పరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత ఈ విషయంలో మేము రాష్ట్రాలతో చర్చిస్తున్నాము అని శ్రీ చావన్ అన్నారు.

శ్రీ మనుభాయ్ పటేల్ ప్రశ్నకు జవాబు చెబుతూ దక్షిణాదిలో ... భాషా సమస్య ... కారణంగా ... శ్రీ చావన్ అన్నారు.

ఈ చర్యను మద్రాసు ప్రభుత్వం ... కొందరు కేంద్ర మంత్రులు ... ప్రశ్నించారు.

శ్రీ చావన్ జవాబు చెబుతూ కొన్ని సందర్భాలలో ఈ విధంగ జరిగిందని అంగీకరించారు.

భాషా సమస్యపై జరిగిన ఆందోళనలో ఏదేని ... శ్రీ చావన్ అన్నారు.

నాగార్జునసాగర్‌కు కేంద్రం నిధులు

ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాద్ మార్చి 1— ... నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ... కేంద్రం ... గ్రాంటును ... ముఖ్యమంత్రి నేడు అసెంబ్లీలో వెలిబుచ్చారు.

దానిని పూర్తిచేయవలసివున్న ప్రాజెక్టు అదనపు సహాయంకింద కేంద్రం గ్రాంటును కేటాయించింది.

కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెటు ప్రతిపాదనలను గురించి ఒక సభ్యుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆయన ఈ ఆశాభావం వ్యక్తపరచారు.

సైగాన్‌లో బౌద్ధ సన్యాసి ఆత్మాహుతి

సైగాన్ మార్చి 1 — 28 సంవత్సరాల వయస్సుగల బౌద్ధ సన్యాసి ... మొన్న ఇక్కడ ... పాంప్‌హావే ... గోడ ... ఆత్మాహుతి చేసుకున్నారు.

వియత్నాంలో శాంతిసాధనకు ... ఆత్మాహుతికి పాల్పడుతున్నట్లు ఆయన వ్రాసిన లేఖ తెలిపింది.

దక్షిణాదిలో పార్లమెంటు సమావేశం

ప్రతిపాదనపట్ల లోకసభ సభ్యుల సుముఖత

న్యూఢిల్లీ మార్చి 1 — పార్లమెంటు సమావేశాన్ని ప్రతి సంవత్సరం ఒక వ్యాయం హైదరాబాద్ లేదా బెంగుళూరులో జరపాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ప్రకాశవీరశాస్త్రి ప్రతిపాదన నేడు లోకసభలో అన్ని పక్షాలవారు సమర్థించారు.

రాజ్యాంగ సవరణ బిల్లుపై శ్రీ శాస్త్రి ప్రసంగం కొనసాగిస్తూ ఈ చర్యలను దక్షిణాది ప్రాంత ప్రజల ... భావాలను పరిగణనలోకి తీసుకోవడానికి తోడ్పడగలవని అన్నారు.

ఢిల్లీ దేశంలో మారుమూల వుందని పార్లమెంటుకు హాజరయ్యే దక్షిణాది సభ్యులు తమ నియోజకవర్గాలతో సంబంధం పెట్టుకొనడం సాధ్యపడడం లేదని ఉత్తరాది వారికి అట్టి సదుపాయం వుందని ఆయన అన్నారు.

అదనపు వ్యయం కాగలదనే ప్రభుత్వం వాదనను శ్రీ శాస్త్రి త్రోసివుచ్చారు.

కచ్ అవార్డు అమలు

అనుసరించవలసిన చర్యలపై 4 వ తేదీన ఢిల్లీలో ఇండో-పాక్ అధికారుల చర్చలు

న్యూఢిల్లీ మార్చి 1— కచ్ అవార్డును అమలుజరపడానికి అనుసరించదగు విధానాలను గురించి చర్చించడానికి భారత, పాకిస్తాన్ ప్రతినిధులు వచ్చే సోమవారంనాడు ఇక్కడ సమావేశమౌతారు.

ఇండియా తరఫున కచ్ ట్రిబ్యునల్ ముందు ఏజెంటు డిప్యూటీ ఏజెంటుగా వ్యవహరించిన డి ఎన్ బానర్జీ డాక్టర్ కె కృష్ణారావులు గుజరాత్ ప్రభుత్వ ప్రతినిధి పాల్గొంటారు.

పాకిస్తాన్ తరఫున ఐ యు ఖాన్, హమీద్ ... పాల్గొంటారు వారు ఒకటి రెండు రోజులలో ఇక్కడకు వస్తారు.

ట్రిబ్యునల్ సూచించినట్లు సరిహద్దుల గుర్తింపుకు సంబంధించిన అంశాలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు ఈ గుర్తింపు రెండు ప్రభుత్వాలు సంయుక్తంగా జరపవలసి వుంటుంది.

సరిహద్దు గుర్తింపుకు ఎంత మంది సిబ్బందిని వినియోగించవలెనందో సోమవారం జరిగే సమావేశంలో నిర్ణయిస్తారు.

గడచిన ఏడాది ఇండియా పాకిస్తాన్‌ల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సరిహద్దు గుర్తింపుల విషయంలో ఏదైనా వివే...

అసియన్‌ల వలస నిరోధం బిల్లు

రాణి ఎలిజబెత్ ఆమోదం

లండన్ మార్చి 1 — కొత్త కామన్‌వెల్తు వలస నిరోధ బిల్లును రాణి ఎలిజబెత్ ఆమోదముద్ర వేయడంతో చట్టంగా అమలులోకి వచ్చింది.

కెన్యాలో బ్రిటిష్ పాస్‌పోర్టులు గల ఆసియన్‌ల వలసను నిరోధించడానికి ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

దిముపూర్ ఎలెక్ట్రిక్ సబ్-స్టేషన్‌కు మార్చి ఎడవ తేదీన ప్రారంభోత్సవం జరగడంతో అస్సాంనుంచి నాగభూమికి విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభం కామన్నట్లు కొహిమా వార్త.

దావు సప్తం ఎటువంటి దాని ... కోసం ట్రిబ్యునల్‌కు నివేదించవలసి వుంటుంది.

ట్రిబ్యునల్ అవార్డు వచ్చిన తేదీనుంచి ఆరు మాసాలలో సరిహద్దు గుర్తింపు పనిపూర్తి కావలసివుంటుంది.

మొన్న ఢిల్లీలో వివిధ భాషలకు చెందిన పదా... మంది రచయితలకు రాష్ట్రపతి సాహిత్య అకాడమి బహుమతులను ప్రదానంచేశారు ఆ రచయితలలో కొందరిని చిత్రంలో చూడవచ్చు

కాశ్మీర్ నాయకుల రౌండ్‌టేబుల్ సభ

జరపాలనే ప్రతిపాదన లేదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చావన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ మార్చి 1— కాశ్మీర్ సమస్య గురించి చర్చించేందుకు కాశ్మీర్ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసే ప్రతిపాదన లేదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై బి చావన్ నేడు స్పష్టపరిచారు.

విదేశీ వ్యవహారాలు రక్షణ వంటి విషయాలను కేంద్ర ప్రభుత్వం స్వీకరించి కాశ్మీరుకు స్వతంత్ర ప్రతిపత్తి యిచ్చే ప్రతిపాదన కూడా ప్రభుత్వం పరిశీలనలో లేదని ఆయన వివరించారు.

కాశ్మీర్ సమస్యపై పెక్కు అనుబంధ ప్రశ్నలకు శ్రీ చావన్ జవాబు చెబుతూ కాశ్మీర్ విషయంలో నూతన విధానం అనుసరించాలనే ప్రతిపాదన పరిశీలనలో లేదని అన్నారు.

షేక్ అబ్దుల్లా దురుద్దేశ్యాల దృష్ట్యా ఉత్పన్నమైన పరిస్థితిని గురించి శ్రీ వై బి చావన్ ప్రశ్నించారు.

రాజ్యాంగం పరిమితిలో కాశ్మీర్ సమస్యను గురించి చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఇదివరకు పత్రికా గోష్టిలో చేసిన ప్రకటన విషయం వాస్తవమేనా అని ... ప్రశ్నించారు.

శ్రీ చావన్ జవాబు చెబుతూ ప్రధాని ప్రకటనలోని అసలు అర్థం ... అర్థాలు తీయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

షేక్ అబ్దుల్లా ప్రకటనలను గురించి కాశ్మీర్ సమస్యను గురించి సభ్యులు అనేక ప్రశ్నలు ... ప్రభుత్వంనుంచి సమాధానం పేకరించడానికి ప్రయత్నించారు.

షేక్ అబ్దుల్లాను ఎందుచేత విడుదల చేశారు అని అడిగిన ప్రశ్నకు శ్రీ చావన్ జవాబు చెబుతూ అనేకమంది పార్లమెంటు సభ్యులు షేక్ అబ్దుల్లా విడుదలపట్ల అనుకూల ... అన్నారు. ... తరువాత షేక్ అబ్దుల్లాను నిర్బంధంలో వుంచడం ఇట్టి సమ్మతం కాదని కూడా ఆయన అన్నారు.

శ్రీ బలరాజ్ మధోక్ ప్రశ్నకు శ్రీ చావన్ జవాబు చెబుతూ కాశ్మీర్ రాజకీయాలలో ... విశ్వసించే షేక్ అబ్దుల్లా ... దృష్టితో వ్యవహరించాలని అన్నారు. ఈ సమయంలో ఏ సమస్యకు క్రమంగా ఒక రూపం తీసుకొనడాన్ని అనుమతించాలి ఆయన అన్నారు.



1968 మార్చి 2 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ తదియ
తదియ: పగ 2.47 రేవతి: రా॥ 1.36
వర్జ్యం పగ 2.36 నుంచి 3.18 వరకు

1968 మార్చి 3 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ చవితి
చవితి: సా॥ 4.31 అశ్విని: తె॥ 3.57
వర్జ్యం: రా॥ 11.34 నుంచి 1.20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మురార్జీ బడ్జెటు

మూలుగుతున్న నక్కపై పడిన తాటిపండులా పోల్చవచ్చు శ్రీ మురార్జీ కొత్త బడ్జెటును, ఆయవ్యయాలను సరిపుచ్చుకొనలేక సతమతమౌతున్న మధ్యతరగతి స్థితిని ఆయన కొత్త బడ్జెటులోని అనేక ప్రతిపాదనలు మరింత అధ్వాన్నం చేయబోతున్నాయి.

"కొత్త పన్నులవల్ల సామాన్యకుటుంబీకుడిపై కొత్త భారం పడదు; పడినా, అది నామమాత్రమైనదే కాగలదు" అని ఆర్థిక మంత్రిత్వ శాఖవారు చెప్పవచ్చు. ఇది వారికి మామూలు పాటే. ఏవో అంకెలను ఏకరవు పెట్టి, ఈ కొత్త పన్నువల్ల ఈ వస్తువు ధర ఇంతకంటె పెరగదని వారు పన్నులను పెంచిన ప్రతి సందర్భంలో ప్రకటన చేస్తూ వుంటారు. కాని, రూపాయికి పైసా చొప్పున ధర పెరగగలదని వారు చెప్పగా, పది పైసల వరకు కూడా పెరగడం కద్దు.

ప్రతి సంవత్సరం బడ్జెట్లు తేదీకి అయిదారు వారాల ముందునుంచే బహుశా దీనిపై పన్ను కొత్తగా పడవచ్చునని, దానిపై పాత సుంకం పెరగవచ్చునని ఆ వస్తువుల ధరలను వ్యాపారస్థులు పెంచివేయడం జరుగుతున్నది. అయినప్పుడు ఒక వస్తువుపై అదనంగా పన్ను లేదా, సుంకం పడినప్పుడు దాని ధర అంతకంతగా పెరిగిపోవడం అబ్బురమా?

"చాక్లెటు ఒక లగ్జరీ" అని చెప్పడం, "పోస్టు కార్డు ధరను, కవరు ధరను పెంచడంవల్ల అనవసరంగా ఉత్తరాలు వ్రాయడం తగ్గిపోగలదు" అని చెప్పడం సులభమే కావచ్చు. అంగడిలో చాక్లెట్ చూచి, దాన్ని కొనిపెట్టవలసిందిగా మారాంచేసే పిల్లవాడికి "ఇది లగ్జరీ" అని ఏ తల్లి చెప్పగలదు? ఆ మాట విని, ఎంతమంది పిల్లలు ఏడుపు మానివేస్తారు?

ప్రతి పైసను చూచి చూచి ఖర్చుచేసుకొనవలసి వస్తుండగా మధ్యతరగతికి చెందినవారు తిని కూర్చోలేక అనవసరంగా బంధుమిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతున్నారని సూచించడం సయితం ఎంతవరకు సమంజసం?

కొత్త బడ్జెటు ప్రతిపాదనలలో ఎక్కువగా బాధాకరమైనటువంటిది పోస్టల్, టెలిగ్రాఫ్ రేట్ల హెచ్చింపు. పోస్టు, ఈ శాఖ సమర్థంగా పని చేస్తుంటే, ఈ హెచ్చింపు కొంతవరకు సహించవచ్చు. తక్కిన పెక్కు ప్రభుత్వ శాఖల కంటె ఈ నాటికీ కూడా ఇది చాలా మెరుగు కావచ్చుగాని, రానురాను ఇది కూడా సవ్యంగా పనిచేయడం లేదు. రేపటికి చేరవలసిన ఉత్తరం ఎల్లుటికే తప్పక చేరగలదని ఇదివరలో ఒక నమ్మకం వుండేది. అది ఎప్పుడు చేరుతుందో ఇప్పుడు చెప్పడం కష్టం. అవసరం కలిగి టెలిగ్రామ్ పంపితే, అవసరం తీరిన తర్వాతగాని అది ప్రస్తుతం చేరడం లేదు. ఈ పరిస్థితిలో పోస్టుకార్డు ధరను దాదాపు రెట్టింపు చేస్తా మనడం, కవరు ధరను పదిహేను పైసల నుంచి ఇరవై పైసలకు హెచ్చిస్తా మనడం, ఇదే విధంగా టెలిగ్రామ్ రేటును, మనియార్డర్ ఫీజును పెంచుతామనడం ప్రజా బాహుళ్యానికి ఎంతైనా బాధాకరంగా తోచడం సహజం.

ఇదే విధంగా ప్రతి ప్రతిపాదనను పట్టి చూడనక్కరలేకుండానే శ్రీ మురార్జీ బడ్జెటు ప్రజాసామాన్యంపై, ప్రత్యేకించి మధ్యతరగతిపై, కొత్త బరువులను మోపబోతున్నటు నిస్సందేహంగా చెప్పవచ్చు. కాగా, వాణిజ్య వర్గాలవారు, పారిశ్రామిక వర్గాలవారు దాన్ని గురించి ఏమి భావిస్తున్నారో స్పష్టంగా తెలియడం లేదు. ఈ వర్గాలకు చెందిన మద్రాసు ప్రముఖులలో ఒకరేమో "మురార్జీ బడ్జెటు పరిశ్రమలకు ప్రోత్సాహకరంగా వున్న"దని వ్యాఖ్య చేయగా, మరొకరు "పరిశ్రమలకు కొత్త పెట్టుబడులను ఆకర్షించడానికి ఇది ఎంతమాత్రం తోడ్పడ"దని ప్రకటించారు. మరి కొన్నిరోజులు పోతే తప్ప ఈ భిన్నాభిప్రాయాలలో ఏది సరైనదో తెలియదు.

శ్రీ మురార్జీ మాత్రం వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తికి దోహదాన్ని కూర్చడాన్నే తాను తన ప్రతిపాదనల ద్వారా లక్షించినటు చెబుతున్నారు. కాని, ఒక్క ఉదాహరణనే తీసుకోండి. రేడియోల మీద, ట్రాన్సిస్టర్ల మీద సుంకాన్ని పెంచడం వాటికి సంబంధించిన పరిశ్రమలకు దోహదాన్ని కూర్చడం కాగలదా? ఇవి మన దేశానికి కొత్త పరిశ్రమలు, ఇవి పూర్తిగా కుదురుకోనైనా లేదు. అయినప్పుడు రెండు కోట్ల రూపాయలకుపైగా వాటినుంచి అదనంగా ఆదాయాన్ని ఆశించడం వల్ల వాటి పురోభివృద్ధి కుంటుపడదా? పైగా, రేడియోలు, ట్రాన్సిస్టర్ల ధరలను పెంచడం మధ్యతరగతి పైనే తిరిగి మరింత భారాన్ని మోపడం కాదా?

ఈ బడ్జెటులో అందరు హర్షిస్తున్న ప్రతిపాదన ఒక్కటే కనబడుతున్నది. అది వార్షిక డిపాజిట్ పథకానికి స్వస్తి. దీనివల్ల మన ఆర్థికవ్యవస్థకు ఏమి ప్రయోజనం కలిగిందో తెలియదుగాని, ఎందరెందరికో ఇది ఒక పెద్ద పీడగా పరిణమించింది. దీన్ని రద్దుపరచాలని కొంతకాలంగా జరుగుతున్న సూచనలను మన్నించినందుకు శ్రీ మురార్జీని అభినందించాలి.

నిన్నటి బడ్జెటు ప్రతిపాదనలలో ఎవరికైనా కొట్టవచ్చినట్టు కనబడేది దేశ రక్షణ శాఖకు సంబంధించిన వ్యయం, 1968-69 సంవత్సరంలో ఇది 1,015 కోట్ల రూపాయలు కాబోతున్నది. 1960-61 నాటి మొత్తంతో పోల్చినప్పుడు ఇది దాదాపు నాలుగు రెట్లు, ఇంతగా మన రక్షణవ్యయం పెరగడం వల్లనే అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. ఇందువల్లనే మన నాల్గవ పంచవర్ష ప్రణాళికను వాయిదా వేసుకోవలసి వచ్చింది కూడా.

అయితే, దేశరక్షణకు ఎంత మూల్యమైనా స్వల్పమే. అన్యరాజ్యాల పట్ల మనకు శత్రుత్వం లేనందున అన్యరాజ్యాలు మనపట్ల మైత్రి నెరపగలవని మనం భావించాము, ఇది భ్రమతో కూడిన భావమని చైనా, పాకిస్తాన్‌లు నిరూపించాయి, 1961-62లో చైనా మనపై ఆకస్మికంగా ముట్టడి జరిపినప్పుడు దేశరక్షణ సన్నాహాల విషయంలో మనం ఎంత ప్రమత్తంగా వున్నామో స్పష్టపడింది. అటు పిమ్మటనే రక్షణశాఖవిషయమై మనం శ్రద్ధను పెంచడం జరిగింది, ఆ సంవత్సరంలో మన దేశ రక్షణశాఖ వ్యయం 312 కోట్ల రూపాయలు మాత్రమే. ఆ మొత్తం గత సంవత్సరంలో 970 కోట్లకు పెరిగింది, అంతటితో నైనా సరిపుచ్చక, వచ్చే సంవత్సరం దేశరక్షణ శాఖకై 1,105 కోట్ల రూపాయలను వెచ్చించగోరడం 1961-62 నాటి పరాజయ పరాభవాలు స్వతంత్ర భారత దేశం ఎవరి నుంచి, ఎన్నటికీ పొందరాదన్న పట్టుదలతోనే.

చైనాతో పాకిస్తాన్‌తో వివాదాలను చంపుకున్న పక్షంలో ఈ రక్షణ వ్యయభారం తగ్గగలదని కొందరు సూచించకపోవడం లేదు. అయితే, ఈ రెండు రాజ్యాలతో వివాదాలను మనం కోరలేదని, కావాలని అవే మనతో కలహాలకు దిగినవని వారు విస్మరిస్తున్నారు. పైగా, ప్రతి దేశం ఎటి ఆకస్మిక పరిణామాలనైనా ఎదుర్కొనగల స్థితిలో తన రక్షణబలాలను నిలుపుకోవాలి. జీవితంలో మిత్రులుండేది శక్తిమంతునికే, దుర్బలునికి కాదు.

దేశరక్షణ శాఖనిమిత్తం సాలుకు వెయ్యి కోట్లనే కాక, అవసరమైతే రెండువేల కోట్లనైనా వెచ్చించవచ్చు గాని, దానిలో ఒక్క రూకైనా దుర్వినియోగం కాకుండా జాగ్రత్త పడాలి. పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీల నివేదికలను చూడగా, మన రక్షణశాఖలో కొంత దుబారా జరుగుతున్నటు తెలుస్తుంది. దీన్ని పూర్తిగా నిరోధించడానికి ప్రయత్నించాలి.

కాగా, ప్రభుత్వ యంత్రాంగం వ్యయం పెరగడానికి తగు సమర్థన కనబడదు. అనవసర శాఖలను సృష్టించడం, అక్కరలేని సిబ్బందిని చేర్చుకొనడం — ఈ లోపాలు విశేషంగా కానవస్తున్నాయి. వీటిని సవరించుకొనకపోతే, ప్రభుత్వ వ్యయంతో పాటు ప్రజలపై పన్నులు కూడా పెరుగుతూనే పోతాయి.

అంతర్జాతీయ నగరం "అరోవిల్" విశేషాలు

ప్రథమ "అంతర్జాతీయ నగరం" అరోవిల్‌కి 1968 ఫిబ్రవరి 28 వ తేదీన పుదుచ్చేరి సమీపాన శంకుస్థాపన జరిగింది.

ఏ ఒక్కదేశమూ తమ స్వంత ఆస్తిగా పరిగణించుకో జాలనిదై, సుహృద్భావంతో లక్ష్యశుద్ధితో వ్యవహరించే యావన్మంది ప్రపంచ పౌరులమనే భావంతో స్వేచ్ఛగా నివసించేందుకు అనువైన ప్రదేశం ఒకటి, ఈ భూమిమీద ఎక్కడో ఒకచోట ఏర్పడాలని పుదుచ్చేరి అరవిందాశ్రమాన్ని నిర్వహిస్తున్న "మాతృశ్రీ" కలలు కంటుండేవారు.

ఆమె కలలుగన్న ప్రదేశానికి రూపకల్పనే ఈ అరోవిల్ "ఉషస్సు".

ఈ తమ పథకాన్ని ప్రారంభిస్తూ, మాతృశ్రీ, "ప్రపంచ దేశాలన్నిటికి చెందిన స్త్రీ పురుషులు జాతి, మత భేదాలకు రాజకీయాలకు అన్నిటికి అతీతంగా శాంతియుతంగాను, అంతకంతకు ఇనుమడించే సామరస్యంతోను కాలం గడిపేందుకు అనువైన పట్టణంగా, మానవులను దౌర్జన్యానికి పురిగొల్పే సహజ లక్షణాలను నిర్మాణాత్మకమైన మార్గాలగుండా మళ్ళించి కష్టాలను, బాధలను తొలగించడానికి, మానవులలో దౌర్బల్యాన్ని, అజ్ఞానాన్ని అధిగమించడానికి, మానవులలో లోపాలను ... దానికి అనువైన సదానంద శాంతి ధామంగా" అరోవిల్‌ను అభివర్ణించారు.

సమితి తాలూకు విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక వ్యవహారాల సంస్థ (యునెస్కో) 14వ సర్వసభ్య సమావేశాలలో పాల్గొన్న భారతీయ ప్రతినిధివర్గం శ్రీ అరవిందో సొసైటీ అభ్యర్థనను పురస్కరించుకొని, అరోవిల్ స్థాపన విషయమై ఒక తీర్మానాన్ని దాఖలు చేసింది, సభవారు ఏకగ్రీవంగా దానిని ఆమోదించారు. ఈ పథకాన్ని, దానిలో ఇమిడివున్న ఉత్కృష్టమైన ఆదర్శాలను సమితి గుర్తించింది. ఈ సంస్థ ఆదర్శాలపట్ల శ్రద్ధాసక్తులుగల వారందరికి సహాయం చేసింది. పలువురు దేశాలు సాంస్కృతిక రంగంలో సహకరించుకోవడంపట్ల, శాంతి సామరస్యాలను పెంపొందించడంపట్ల ఆసక్తి అభిరుచి గల వ్యక్తులకు, సంస్థలకు ఈ పథకాన్ని గురించి తెలియపరచవలసిందిగా, యునెస్కోకు సంబంధించిన వ్యవహారాలు చూడడానికై వేర్వేరు దేశాలలో ఏర్పాటై వున్న సంఘాలను కోరింది.

సముద్రం ఒకవైపున, మూడు సరస్సులు, మరొకవైపున గల 15 చదరపు మైళ్ళ విస్తీర్ణం గల స్థలంలో ఏర్పాటయ్యే ఈ అంతర్జాతీయ నగరం అరోవిల్ ప్రధానమైన అరవిందాశ్రమం నుంచి మూడు మైళ్ళ దూరం వ్యాపించి ఉంటుంది.

50 000 మందికి తగిన వసతి వుండే విధంగా ఈ నగరాన్ని నిర్మిస్తారు. రాగల 15 ఏళ్ళలో ఇక్కడ జనాభా ఆ సంఖ్య నందుకోగలదని భావిస్తున్నారు. ఈ నగర నిర్మాణానికి నమూనాలను, ఫ్రెంచి వాస్తు శాస్త్రజ్ఞుల బృందం రూపొందించింది.

అరోవిల్‌లో నాలుగు పేటలు వుంటాయి. ఒక పేట నివాస గృహాలు, ఉద్యానవనాలు ఏర్పాటవుతాయి. రెండవ పేట, అంతర్జాతీయ మండలంగా వెలుగొందుతుంది. ఆయా దేశాల కళాసంస్కృతులకు, అక్కడి విశిష్టమయిన చేతిపనులకు దర్పణాలుగా భాసించే మండపాలు ఒక్కొక్క దేశానికి ఒకటి చొప్పున ఇక్కడ ఉంటాయి.

సాంస్కృతిక మండలం అన్న పేరుతో ఉండే పేట, ప్రపంచ నాగరికతా వికాసాన్ని, సంపదను చాటేదిగా వుంటుంది రకరకాల క్రీడలకు సౌకర్యాలు కూడా ఇక్కడ ఏర్పాటవుతాయి.

ఇక, అరోవిల్ అంతటికి, "ఆయువుపట్టు" అనదగిన పేట— పారిశ్రామిక ప్రాంతం. రకరకాల పరిశ్రమలను, చేతి పనులనూ ఇక్కడ చూడవచ్చు. వ్యవసాయ సంబంధమైన ఎన్నో రకాల పనులను, పరిశ్రమలను చేపట్టే వాడ కూడా ఏర్పాటవుతుంది.

ఈ అంతర్జాతీయ నగరానికి కంతకు కేంద్రస్థానంలో "సమైక్యతా భావోద్దీపక ఉద్యానవనం" ఏర్పాటు అవుతుంది.



అంతర్జాతీయ నగరం "అరోవిల్" లో పనిచేసే ప్రథమ కార్యకర్తల బృందానికి ఏర్పాటుచేసిన నివాసగృహం

దేశీయ వైద్య విధానాల పట్ల సవతితల్లి ప్రేమ

అసెంబ్లీలో విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 1 — రాష్ట్ర శాసన సభలో నిన్న వైద్య, ఆరోగ్యశాఖ బడ్జెటు పద్దులపై చర్చ ప్రారంభమైనపుడు ఆయుర్వేదం, హోమియోపతి వైద్య విధానాలపట్ల సవతితల్లి ప్రేమను చూపుతున్నట్లు, వైద్య సౌకర్యాల విషయంలో తెలంగాణాపట్ల శీతకన్నుతో వ్యవహరిస్తున్నట్లు వైద్య సౌకర్యాలు అభివృద్ధిపట్ల అలక్ష్యం వహిస్తున్నట్లు పలువురు సభ్యులు విమర్శించారు.

డెమొక్రటిక్ ఫ్రంట్ కార్యదర్శి శ్రీ టి. పురుషోత్తమరావు చర్చను ప్రారంభిస్తూ, కుటుంబనియంత్రణ ప్రచారానికి సముచిత పద్ధతులను అవలంబించాలని ప్రభుత్వాన్ని కోరారు.

స్వతంత్ర డాక్టర్ టి. ఎస్. మూర్తి మాట్లాడుతూ, తెలంగాణా ప్రయోజనాలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు, తెలంగాణా విషయంలో కుదిరిన ఒప్పందాన్ని ప్రభుత్వం అతిక్రమిస్తున్నదని ఫిర్యాదు చేస్తూ, అది ప్రమాదకర పరిస్థితులకు దారితీయగలదని హెచ్చరించారు.

మంత్రివర్గంలో తెలంగాణా ప్రతినిధులు "ద్వితీయ స్థానాన్ని" మాత్రమే పొందుతున్నారని, వారు తెలంగాణా యోగక్షేమాలను పరిరక్షించలేకపోతే పదవులకు రాజీనామా చేయాలని ఆయన కోరారు.

శ్రీ పురుషోత్తమరావు తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"కుటుంబనియంత్రణ కార్యక్రమాల నిర్వహణలో ప్రజలపై ఒత్తిడి చేయడం కూడదు. ప్రజల ధార్మిక, సాంఘిక, రాజకీయ విశ్వాసాలకు అనుగుణంగా ప్రభుత్వం కృషిని కొనసాగించడం అవసరం. సంతాన నిరోధక సాధనాలను ఉపయోగించడంవల్ల యువకులు నైతిక ధర్మవిరుద్ధులు కాగలరన్న విషయాన్ని ప్రజలకు ప్రభుత్వం చెప్పాలి. కుటుంబనియంత్రణ అవసరాన్ని నేను ఎంతగా గుర్తించినప్పటికీ కొన్ని రాజకీయ సాంఘిక పరిస్థితులను విస్మరించతగదు.

"కుటుంబనియంత్రణ కార్యక్రమాలవల్ల ఏ కులంపైనా, ఏ మతంపైన అదనపు భారం పడకుండా చూడాలి. దేశవిభజనానంతరం ఇండియాలో మూడున్నర కోట్లమంది మాత్రమే ముస్లిం వుండగా ప్రస్తుతం వారి సంఖ్య ఎనిమిది కోట్లవరకు పెరిగింది ఇది చాల ముఖ్యమైన విషయం. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను కొనసాగించడానికి ప్రభుత్వం సాత్విక పద్ధతులను అవలంబించాలి."

డాక్టర్ల నియామకంలో అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదుచేస్తూ ప్రభుత్వ డాక్టర్ల ప్రయివేట్ ప్రాక్టీసును నిషేధించాలన్న ప్రతిపాదన ఉత్తమమైనదే అయినప్పటికీ ఆచరణసాధ్యం కాదని ఆయన అన్నారు.

డాక్టర్ టి.ఎస్. మూర్తి తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఆరోగ్య పథకాలకు ఏటేటా కేటాయింపులు తగ్గిపోవడం విచారకరం. ప్రయోగశాలలు గాని, ఉద్యోగులు గాని, ఆధునిక సదుపాయాలు గాని లేని గ్రామాలకు డాక్టర్లు ఒప్పుకోవడం అర్థరహితం.

ఆధునిక వైద్యం ఖర్చు ప్రయాసతో కూడినది, దాన్ని అవలంబించడానికి డాక్టర్లకు ఆధునిక సౌకర్యాలు కావాలి.

"మెడికల్ స్టోర్స్‌ను రద్దుచేయాలి జిల్లా మెడికల్ ఆఫీసర్లకు ఎక్కువ అధికారాలు అప్పగిస్తూ అవసరాలు స్థానికంగా మందులను కొనుగోలు చేయడానికి అనుమతివ్వాలి.

"నేను కూడా డాక్టరును అయినప్పటికీ గవర్నమెంట్ డాక్టర్లు ఆసుపత్రులలో తమ ప్రయివేటు ప్రాక్టీసు ఏవిధంగా వినియోగించుకుంటున్నారో చెప్పడానికి సిగ్గుపడుతున్నాను ఒక ఆసుపత్రి స్పెషల్ వార్డులో వున్న రోగి తన ప్రయివేటు ప్రాక్టీసుకు అవరోధం కలిగిస్తున్నందుకు ఆయనను మరొకచోటకు వెళ్ళమని కోరిన ఉదంతం నాకు తెలుసు.

కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబిస్తున్న దృష్ట్యా శిశు సంక్షేమ పథకాలపట్ల మరింత శ్రద్ధ వహించాలి. వేలకంటె హెచ్చు ఖర్చు చేస్తున్న డైరెక్టరేట్ రవాణా విభాగాన్ని రద్దుచేయాలి.

అస్తిత్వవాదంలో "హేతువు"కు అర్థమేమిటి!

(నిన్నటి సంచిక తరువాయి)

శ్రీ
జె. ఎస్ ఆర్ ఎల్. నారాయణమూర్తి

మన శరీరంద్వారా మనకు మన దృష్టిలోని ఇతరుల దృష్టిలోను విషయత్వం (objectivity) ఏర్పడుతుంది, మన శరీరంద్వారా మనకు ప్రపంచజ్ఞానం కలుగుతుంది మన శరీరమే మనకు లేకుండాపోతే అలాటి శరీర రహితస్థితిలో మన ప్రపంచమే మనకు కాకుండా పోతుంది. మన శరీరం ద్వారానే మనం ప్రపంచంలో అవతరిస్తాం. సత్తామనకు అతీతవస్తువుగా స్ఫురిస్తుంది, దానికి విషయి - విషయ విభజన లేదు, దానితో సంబంధం పాల్గొనడం ద్వారా మన భౌతిక, ఆధ్యాత్మిక అస్తిత్వంలో అది అభివ్యక్తమవుతుంది ఏ విధమైన ప్రమాణాల ద్వారానైనా సరే మనం ఈ సత్తా ఉనికిని, వ్యక్తతాన్ని నిరూపించలేం

సార్థకమైన స్వేచ్ఛ కలిగిన వ్యక్తి తన "శ్రద్ధ" ఏ లక్ష్యంలో కనపడుతుందో ఆ లక్ష్యంలనె సాధించవచ్చునని మనసు మనం అధిగమించాలంటే ఈశ్వర సంకల్పానికి లోబడి ఆ పుణ్య వ్యక్తితో సంబంధం కలిగివుండాలి ఎవరు రూపంలో ఆ తత్త్వదర్శనం చేసుకోవాలి ఎకాలో పురుషుడు పాల్గొనడమే జరగకపోతే మనవునికి మనవునికి మధ్య సంబంధమే లేదు

సార్త్ర్ దృష్టిలో మానవ అస్తిత్వానికి కారణం ఏమీలేదు సత్తాలేకుండా శూన్యానికి అర్థంలేదు సలనా సత్తా లేకపోవడమే శూన్యత అసలు సత్తాకే కారణంలేదు కారణాలన్నీ మానవ చైతన్యం ఏర్పడ్డ తరవాతే పుట్టినవి సత్తామనకు శూన్యమే ఓరేటుకంగా అతిగా అలా పడివుంది సత్తా అర్థహీనమయింది అనంతాన్ని పొందడానికీ సత్తాలో లీనమవడానికీ ఈశ్వరుడు కావడానికీ సతతం చేసే ప్రయత్నమే మానవజీవితం కాని ఈ ప్రయత్నం సఫలం కావడం అసంభవం ఎందుకంటే ఒకే ఒక వస్తువు తనకు తానే మూలం అవడం సత్తా కావడమూ దానితో పాటే తాను చైతన్యం కలిగి వుండడం అసంభవం సత్తా కాలేకపోవడం చైతన్యపు నిర్మాణంలోనే వుంది. కాని అలాకావాలని సతతం చేసే ప్రయత్నంలో చైతన్యం జీవితం నిండివుంది అందుకని మానవ జీవితమే నిష్ఫలం పై కారణంవల్లనే భగవంతుడు లేడు భగవంతుడంటే తనకు తానే మూలం సత్తా అవగలిగిన చైతన్యం అన్నమాట కానీ ఈ రెండు భావాలు పరస్పర విరుద్ధాలు అందువల్ల భగవంతుడు వుండడానికి వీలు లేదు

ప్రస్తుత విమర్శనా విషయమైన పుస్తకంలో రెండు భాగాలున్నాయి మొదటి భాగంలో పలువురు ప్రధాన అస్తిత్వ వాదుల అభిప్రాయాలను రచయిత వివరించారు రెండవ భాగంలో అస్తిత్వవాద ప్రాదుర్భావమూ దాని విమర్శ ఉన్నాయి. పుస్తకం చివర అస్తిత్వ వాదానికి సంబంధించిన పుస్తకాల పట్టిక ఒకటి ఉంది.

దర్శన శాస్త్రంలో పి. హెచ్. డి. డిగ్రీ కొరకై తాను వ్రాసిన థీసిస్ నుంచి ఈ పుస్తకం ఉద్భవించిందని చెప్తారు రచయిత

అస్తిత్వవాద దర్శన సిద్ధాంతాన్ని పరిశీలన చెయ్యటం పాశ్చాత్య దర్శనశాస్త్ర చరిత్రదృష్ట్యా దానిని వ్యాఖ్యానించి వివరించడం ఈ పుస్తక లక్ష్యం అని రచయిత తన పీఠికలో పేర్కొన్నారు స్వరూపవాద (Essentialist) అంశాలపై ఆధారపడి వ్యక్తికి సత్తాకూ మధ్య సంబంధాన్ని వివరించడం మూలకంగా అస్తిత్వవాద ప్రయోజనాలకే నష్టం చేకూరిందని ఈ రచయిత అభిప్రాయం

హేతువనే (Reason) పదానికి రచయిత సినారీ స్పష్టమైన అర్థాన్ని పుస్తకంలో ఎక్కడా చెప్పినట్టు కనబడదు, అంతేకాక, ఆ పదాన్ని అన్నిచోట్లా ఒకే అర్థంలో వాడక పోవడం వల్లనే అస్తిత్వ వాదంలో హేతువు విషయంలో ఆయన చేసిన విమర్శలు కుంటుపడ్డవని చెప్పవచ్చు అస్తిత్వవాదంలో ఏ అంశాన్ని ఆయన విమర్శించదలచుకున్నారో ఆయన మనసులో స్పష్టంగా వున్నట్టు లేదు ఒకసారి హేతువంటే తర్కమని మరొకసారి బుద్ధి అని ఇంకొకసారి పదార్థాలని (Categories) తిరిగి ఒకసారి స్వరూపవాదమని అంటారు లతో హేతువన్నా ఆయన ఉపయోగం దాదు ఈ అర్థాలన్నీ ఒకటేనని ఎలా అనగలం?

పుస్తకం రెండవభాగంలో రెండవ అధ్యాయంలో రచయిత కొన్ని విమర్శలు చేశారు అవి నాకు అర్థహీనంగా కనబడుతున్నాయి, వాటిలో కొన్నిటిని తెలుగులోకి అనువదించడం కూడా కష్టమే ఉదాహరణకి: సాంఘిక జీవితం అర్థవాత జీవితం అనే భావాలమధ్య స్పష్టమైన వివక్షణ చేయక పోవడంవల్ల అస్తిత్వవాదులు అస్తిత్వాన్ని స్వరూపంగానూ స్వరూపాన్ని అస్తిత్వంగాను మార్చారు" (పే 174) ఈ వాక్యంలో మొదటి భాగానికీ రెండవ భాగానికీ సంబంధం ఏమిటో నాకు బోధపడడం లేదు అస్తిత్వవాదులు మానవుని ఆంతర్యత్వంలోని విషయాలను భావాల ద్వారా సహేతుకంగానే వివరించారు అంత మాత్రంతో వారు "బుద్ధి తత్త్వాలను అతీత తత్త్వాలుగా మార్చా"రని వారిని నిందించడంలో నాకేమీ అర్థం కనబడడం లేదు అస్తిత్వవాదులు అనేకులు దృశ్యశాస్త్ర (Phenomenological) పద్ధతుల ద్వారా అంతశ్చైతన్య విషయాలను వివరించారనే విషయం తెలిసిన ఎవరైనా ఇలాంటి విమర్శ చేయరు

మనకు బాహ్యంగా మన చైతన్యానికి అంటని స్వతంత్ర ప్రపంచం ఉందని దృశ్యశాస్త్రజ్ఞులకు అస్తిత్వవాదులకూ ఏ సంశయమూ లేదు అలా అని వారు కేవలం ప్రాతీతికమైన జ్ఞానానికి మాత్రమే ప్రాధాన్యమిస్తారని కాదు మానవుని చైతన్యంలో వెదాని ద్వారానే దేశం కాలం స్వేచ్ఛ విలువలు నిస్పృహ మృత్యువు ఈశ్వరుడు అనే వాటికి అర్థంవుంది అందుకని ఈ పదార్థాలు అస్తిత్వంలో ఏ భాగంలో వున్నా"యని (పే 174) వారిని ప్రశ్నించడంలో సబబేమి వుంది? "అస్తిత్వంలో పలానా భాగంలో" అనే పదసమూహానికి అస్తిత్వవాదుల దృష్టిలో అర్థంలేదు అస్తిత్వవాదం బోధించడం వాటి పుట్టుపూర్వోత్తరాలను సరిగా అర్థం చేసుకోక పోవడం మూలంగా ఇలాంటి విమర్శ ఉద్భవిస్తాయి

అలాగే "అతీతం Transcendent అని అనే మాటకు సార్త్ర్ దర్శనంలో అర్థంలేని భావపరూ వ్యావహారిక గుణమైన శూన్యతకు సార్త్ర్ అతీత వస్తువు గుణంగా చేశారని ఆయనను విమర్శించారు

మన అస్తిత్వంలోని విషయిక వ్యావహారిక ప్రపంచాతీత వస్తువులను మనం హేతువు ద్వారా తెలిసికొనలేమని ప్రపంచంలో మన అస్తిత్వం శ్లేషకమైనదని, హేతువుకు అర్థం మన చైతన్యం తరవాతనే ఏర్పడింది హేతువు మానవజీవితంలో ఒక భాగమేనని మన జీవిత సమస్యలకు హేతువు ద్వారా కాక అంతరదృష్టి వంటి ఇతర పద్ధతుల ద్వారా పరిష్కారం అన్వేషించాలని అస్తిత్వ వాదులు అంటే దాని అర్థం వారు హేతువును ఉపయోగించ ఇష్టపడరని (సార్త్ర్ వంటివారి హేతుపూర్వకమైన రచనలు దర్శనశాస్త్ర చరిత్రలో అరుదు) దానికి వారు వ్యతిరేకులని వారిని విమర్శించడం సమర్థనీయం కాదు అస్తిత్వవాదులు ఏ పదాలను కూడా ఉపయోగించకూడదని రచయిత ఉద్దేశ్యమా? చైతన్యంలోని ఈ అంశాన్ని పదార్థాల ద్వారా వివరించినంత మాత్రాన ఆ అంశం పదార్థాలు ఒకటే అనిపించుకోవడం కారణాలు మనందరిలోను సామాన్యంగా ఉన్న అనేక అంశాలను ఆ విధంగా వివరించవచ్చు అయితే మానవునిలో కొన్ని అంశాలను విషయపూర్వకంగా (Objectively) వివరించవీలు లేదనే అస్తిత్వవాదుల అభిప్రాయమేమిటని అడగవచ్చు ఆ అంశాని వారు పదార్థాలతో వర్ణించకుండా మాదిరిదే పరిశీలించుతుందని వారి నమ్మకం కావచ్చు కదా? ఉదాహరణకు "ఎవము" అనే మాటను వాడినంతలో నా స్వతమైన ఎవముని నేను వర్ణించడానా? దాని స్వరూపాన్ని నేను మాటలలో వివరించలేను ఆ మాట ద్వారా దానిని సూచించగలను అంతే

అస్తిత్వవాదులు తమ పరిశోధనలను హేతుపూర్వకంగా కాక సహజగుణానికి అర్థమయ్యేట్టుగాను అంగీకారయోగ్యంగాను మరే ధంగా కదం చేయగలరు? (వారు హేతువును ఉపయోగిస్తూ హేతువును వ్యతిరేకిస్తారని సినారీగారి విమర్శ) ఈ విమర్శకు వివరంగాపోయే సావకాశం మనకు లేదు

అస్తిత్వవాదంపై ముఖ్యంగా చేయవలసిన విమర్శ సినారీ ఎక్కడా చేసినట్టు కనబడదు, అది అస్తిత్వవాదులు ఉపయోగించిన దృశ్యశాస్త్ర పద్ధతి విషయంలో మానవుని చైతన్యపూర్వకమైన అనుభవంలోని సార్వజనీనం అనుకునే స్వరూపాంశాలను వివరించడం దృశ్యశాస్త్ర పద్ధతి మరి ఈ సార్వజనీన విషయతత్త్వం (Objectivity) లేదా యథార్థత ఈ వివరణలకు ఉన్నదా అనేదే ప్రశ్న వాటికి ఈ గుణాలు వుంటే అస్తిత్వవాదుల వివిధ వివరణలు పరస్పర విరుద్ధంగా ఉండి వాటిలో ఏకాభిప్రాయం లేకపోవడం ఎందుచేత? అని ఎవరైనా విమర్శించవచ్చు ఉదాహరణకు సార్త్ర్ హైడెగర్‌లలో ఆందోళన భయాలనుగురించిన వర్ణనలు సార్థకాస్తిత్వాన్ని గురించిన వివరణలు సార్త్ర్ వంటివారు తమ వైయక్తిక జీవితానికి ప్రత్యేకమైన అంశాలను వే సార్వజనీనం అనుకొని వాటిని ఒక సిద్ధాంతంగా వ్రాసేస్తున్నారనే అనుమానం వారి రచనలు చదివేవారిలో కలగకపోదు అయితే తక్కిన దర్శనాలలో ఈ ఇబ్బంది లేదా అని అస్తిత్వవాదులు అడగవచ్చు విశ్లేషణాత్మక (Analytical) దర్శనంలో వివాదాలున్నప్పటికీ ఆ వివాదాలను భాషా విశ్లేషణపై ఆధారపడివున్న యుక్తిద్వారాను మనందరికీ అందుబాటులో వున్న సాధారణానుభవం ద్వారాను పరిష్కరించవచ్చునని దృశ్యశాస్త్ర పద్ధతిన చేసిన వివరణలు ప్రాతిభానుభవంపై ఆధారపడినవి కావడం మూలంగా ఏ విధమైన పరిష్కారం వాటికి అందుబాటులో వుండదని విశ్లేషణాత్మక దార్శనికులు సమాధానం చెప్పవచ్చు. ఇలాంటి వివాదానికి సర్వసాధారణంగా అస్తిత్వవాదుల వివరణలలో పైంగా తరిచి చూస్తే భేదాలకంటె సామాన్య విషయాలే ఎక్కువ కనబడతాయనే విషయం కొంచెం సానుభూతితో చూస్తే మనకు కనబడుతుంది.

అస్తిత్వవాదుల సిద్ధాంతాలను రచయిత స్పష్టంగాను, సులభ గ్రాహ్యంగాను చెప్పగలిగారు. ఆయనకు ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం కూడా చాలా బాగా వుందని ఈ పుస్తకం చదివినవారికి తెలుస్తుంది. పాశ్చాత్య దర్శన శాస్త్రంపై మన దేశంలో ముఖ్యంగా ఆంగ్లంలో వచ్చిన కొద్ది పుస్తకాలలో ఇది ఒకటి

Reason in Existentialism by Ramakant Sinari Rs 28/-. Popular Prakashan, 35C, Tardeo Road, Bombay-34.

పెత్తందారు

"ఆందోళన ప్రభావం"

వాషింగ్టన్‌లోని రష్యన్ ఎంబసీ వద్ద పెక్కు ప్రేలుడు సంఘటనలు

—అమెరికాకు సోవియెట్ నిరసన

మాస్కో మార్చి 1—

వాషింగ్టన్‌లోని రష్యన్ రాయబార కార్యాలయం ఆవరణలో నిన్న పెక్కు పర్యాయాలు ప్రేలుడు సంఘటనలు సంభవించినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది

రాయబార కార్యాలయం ఆవరణలోకి ఒక కారు అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించినట్లు కూడా టాస్ వార్తా సంస్థ వెల్లడించింది. నిన్న ఉదయం ఉద్దేశపూర్వకంగా కొందరు జరుపుతూ రష్యన్ రాయబార కార్యాలయంలోకి ప్రవేశించ ప్రయత్నించినట్లు రష్యన్ రాయబార కార్యాలయం ప్రతినిధి తెలిపారు.

నిన్న రాత్రి మొత్తం అయిదు ప్రేలుడు సంఘటనలు రష్యన్ రాయబార కార్యాలయం పరిసరాలలో సంభవించినట్లు రష్యా ఆరోపించింది. అయిదవ ప్రేలుడు సంఘటన అనంతరం రష్యన్ రాయబార కార్యాలయం గోడకు వాలున్నర అడుగు దూరంలో అగ్ని జ్వాలలు ఏర్పడిన్నీ మరొక రాకెట్ అవశేషాలు కూడా రష్యా రాయబార కార్యాలయం ఉద్యోగులు కనుగొన్నారు

మొన్న 21వ తేదీన రష్యన్ రాయబార కార్యాలయం వద్ద పెద్ద ప్రేలుడు సంఘటన సంభవించింది ఈ సంఘటన సంభవించిన తరువాత రష్యన్ రాయబార కార్యాలయం రక్షణకు అమెరికా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనలేదని టాస్ వార్తాసంస్థ పేర్కొన్నది వాషింగ్టన్ నుంచి పంపిన వార్తలో అరోపించారు

వాషింగ్టన్‌లోని రష్యన్ రాయబార కార్యాలయం వద్ద పోలీసు రక్షణ మాత్రమే కల్పించారని ఆ ప్రతినిధి తెలిపారు.

రష్యా నిరసన

రష్యన్ రాయబార కార్యాలయం ప్రతినిధి నిన్న అమెరికన్ విదేశాంగశాఖకు ప్రేలుడు సంఘటనలపై తీవ్ర నిరసన తెలిపారు.

ఏకగ్రీవ ఎన్నిక

చోడవరం మార్చి 1—ఈ తాలూకా నుంచి విశాఖజిల్లా లోకల్ బోర్డు సభ్యుడుగా మాడుగుల పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ బండారు కన్నంనాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయారు ఎన్నికను ఎన్నికల అధికారి శ్రీ డి. వి ఎస్ ఆర్ కృష్ణమూర్తి నిర్వహించారు.

అసియన్‌ల వలస నిరోధం బిల్లు

లార్డ్సు సభలో సుదీర్ఘ చర్చ

లండన్ మార్చి 1—కొత్త వలస నిరోధం బిల్లుపై నిన్న రాత్రి నేటి ఉదయం కూడా బ్రిటిష్ లార్డ్సుసభ చర్చను కొనసాగిస్తున్నది

నిన్న రాత్రంతా జరిగిన చర్చలలో పాల్గొన్న సభ్యులు అలసిపోయినట్లు కన్పిస్తున్నారు. సభ్యులు విశ్రాంతి తీసుకొనడానికి 50 క్యాంపు బెడ్లను ప్రభుత్వం లార్డ్సు సభ కమిటీ రూములలో ఏర్పాటు చేసింది

నిన్న రాత్రి లార్డ్సు సభ కొత్త బిల్లును ఆమోదించ వున్న తరుణంలో ఒన్న అర్ధరాత్రి నుంచి బిలు అమలులోకి వచ్చివుండేది.

అయితే బిల్లుకు అర్ధరాత్రిలో వచ్చిన ప్రాతినిధ్యం ప్రభుత్వానికి ఎన్నయం కలుగజేసింది

మొన్న రాత్రి కామన్సు వలస నిరోధం బిల్లును ఆమోదించింది

వలస నిరోధక విషయంలో బ్రిటిష్ ప్రభుత్వంతొందరపాటును ప్రదర్శించినదని అనవసర ఆందోళనలతో వ్యవహరించిందని విమర్శను లార్డ్ డాన్సులేర్‌గొడీనర్ అందించారు

వలస విషయంలో కట్టుబడ్డ రూపంలో మార్పులు తీసుకురావడం జరిగకపోయిన పక్షంలో వెలాది ఆసియన్‌లు బ్రిటన్‌కు వచ్చే అవకాశం వుందని అన్నారు.

బ్రిటిష్ పాస్‌పోర్టు వున్నవారి విషయం ఆయన ప్రస్తావించి తూర్పుఆఫ్రికాలో వున్న పది లక్షల మంది బ్రిటీషు పౌరులు వచ్చే వారం లండను రావడానికి అర్హత కలిగివుంటారని అన్నారు

జమైకాలో 3 000 మంది బ్రిటీష్ పాస్‌పోర్టు హోల్డర్లు ట్రినిడాడ్ టోబాగోలో వున్న వెల మంది బ్రిటిష్ పౌరులు లలో ఐ వెల మంది సింహళంలోని అడులకుల మంది తియులయన్‌లు మలేషియాలోని పదిమంది సింగపూరులో అనంఖ్యాకులుగా వున్న బ్రిటీషు పౌరులు తూర్పు ఆఫ్రికాలోని ఆసియన్‌లు బ్రిటన్‌లో ప్రవేశించడానికి అర్హత కలిగివుంటారని ఆయన అన్నారు

ఈ పరిస్థితి దృష్ట్యా వలసనిరోధంబిలును తీసుకురావలసి వచ్చిందని ఆయన వివరించారు.

బ్రిటిష్ అనుమతిపత్రాలు లేకుండా లండను వెళ్ళ సంకల్పించినవారిని వైరోబి మాజీ శాయం అధికారులు నిన్న అవరోధించారు.

ఈ విధంగా వెనుకకు త్రిప్పి పంపిన వారిలో వందలాది ఆసియన్‌లు వున్నారు. వారు లండన్‌కు విమానంలో ప్రయాణం చేయడానికి టిక్కెట్లు కొన్నారు.

ఆసియన్‌లకు వీసాల సమస్య

బ్రిటిష్ పాస్‌పోర్టులున్న ఆసియన్‌లు కీన్యాలో ప్రవేశించడానికి వీసాలను పొందవలసి వుంటుందని కీన్యా ఉపాధ్యక్షులు డేనియల్ మోయి ప్రకటించారు.

సోమాలియా నుంచి వారు వచ్చిన్నప్పటికి వారు వీసాలను పొందవలసి వుంటుందని ఆయన అన్నారు

1968 69 ఆర్ధిక సంవత్సరంలో ప్రజల నుంచి ఇరవై కోట్ల రూపాయల వరకు అప్పును సేకరించడానికి మద్రాసు ప్రభుత్వం సంకల్పించినట్లు ముఖ్యమంత్రి శ్రీ అన్నా దురై తన బడ్జెట్టు ప్రసంగంలో తెలియజేశారు

పాక్ జలసంధిలో దీవిని సింహళం ఆక్రమించిందా?

లోకసభలో తీవ్ర గందరగోళం

న్యూఢిల్లీ మార్చి 1—

పాక్ జలసంధిలోని కచ్చాతీవు దీవిని సింహళం ఆక్రమించుకొన్నదనే వార్తపై చర్చ సందర్భంలో నేడు లోకసభలో అరగంటకు పైగా గందరగోళం పరిస్థితి ఏర్పడింది

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, విదేశాంగశాఖ సేటిమంత్రి శ్రీ బి ఆర్ భగత్ జోక్యం కలుగజేసు కొన్నప్పటికి గందరగోళం సమసిపోలేదు

ప్రభుత్వానికి పూర్తి సమాచారం అందే వరకు వేచివుండడం సముచితంగా వుండగలదని ప్రధాని అన్నారు ఈ వార్త సత్యాసత్యాలను గురించి తెలుసుకొన వలసిందని హైకమీషనుకు ఆదేశించినట్లు ప్రధాని తెలిపారు

"సింహళం ప్రజలతోను ప్రభుత్వంతోను మనకు స్నేహసంబంధాలున్నాయి ఈ సమస్యను ఇప్పుడు ఇంతకంటే హెచ్చుగా చెప్పడం చిక్కులను కల్పించవచ్చు అని ప్రధాని అన్నారు

శ్రీ మధులిమాయే శ్రీ జార్జి ఫెర్నాండెజ్ శ్రీ కామేశ్వర సింగ్‌లు ఎదే ఎదే అడిగిన ప్రశ్నకు ప్రధాని జవాబు చెబుతూ కచ్చతీవు ఒకవాన ప్రాంతం కాదని, అప్పుడప్పుడు మత సంబంధమైన ఉత్సవం అక్కడ జరుగుతుందని దానికి ఇండియా, సింహళం నుంచి కూడా ప్రజలు వెడతారని అన్నారు

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ జి ఎ. స్వెల్ అడిగిన ప్రశ్నకు శ్రీ భగత్ జవాబు చెబుతూ ఆ దీవి "నిర్దిష్టంగా" ఇండియా లేదా సింహళం స్వాధీనంలో లేదని అన్నారు.

దీనితో సభలో గందరగోళం ప్రారంభమయింది

ఈ దీవిపై హక్కు కలదని ఇండియా 1956లో పేర్కొన్నదని శ్రీ స్వెల్ పత్రికల వార్తలు ఆధారంగా తెలిపారు

ఎప్పుడైనా సింహళం ఆ దీవిపైహక్కు కలదని తెలిపిందా ఆ దీవి ఎవరిస్వాధీనంలో వున్నది అనే విషయంలో వివాదం వుందని ప్రభుత్వం అంగీకరించిందా? అని శ్రీ స్వెల్ అడిగారు

శ్రీ భగత్ జవాబు చెబుతూ ఈ విషయం 1921 లో నే తలెత్తిందని అన్నారు ఆ దీవి ఎవరి స్వాధీనంలో వున్నది అనే సమస్యను భగత్ ప్రస్తావించి ఆ దీవిలో జన నివాసం లేదు, నివాసం మంచినీరు లభించదు అన్నారు

ఆ దీవి "నిర్దిష్టంగా "ఎవరి స్వాధీనంలో వున్నదో నేను తెలుసుకొన గోరుతున్నాను" అని శ్రీ స్వెల్ పెద్ద గొంతుకతో అన్నారు.

ఇండియా, లేక సింహళం స్వాధీనంలో లేదని శ్రీ భగత్ అన్నారు.

"సిగ్గు సిగ్గు" అంటూ ప్రతిపక్ష సభ్యులనుంచి కేకలు వినవచ్చాయి.

ప్రభుత్వం రాజీనామా చేయాలని జనసంఘం సభ్యులలో ఒకరు కోరారు

వియత్నాం సమస్య

సంప్రతింపులకు ప్రథమ చర్య గా దాడులవిరమణ

అవసరమని హనోయ్ రేడియో వివరణ

హాంకాంగ్ మార్చి 1 —

"వియత్నాం సమస్యపై సంప్రతింపులు ప్రారంభం కావలెనంటే అమెరికా ఉత్తర వియత్నాంపై విమానదాడులను విరమించడంతోపాటు మొత్తం యుద్ధ చర్యలకు స్వస్తిచెప్పాలి అని హనోయ్ రేడియో నిన్న స్పష్టపరచింది

అమెరికా యుద్ధచర్యల నెట్టి షరతులను లేకుండా విరమించిన తరువాత సంప్రతింపులు ప్రారంభం కాగలవని 1954 జెనీవా ఒప్పందం ప్రాతిపదికపై ఉభయ పక్షాలు ఈ సమస్యకు సంబంధించిన అంశాలను చర్చించవచ్చునని ఆ రేడియో వివరించింది

సాన్ ఆంటోనియో ఫార్ములా బ్రిటిష్ విదేశాంగశాఖ మంత్రి సమోదించడతో జెనీవా మహాసభ అధ్యక్షస్థానం వహించిన దేశంగా తన పాత్రను కోల్పోయిందని అమెరికన్ దురాక్రమణ దాడులతో కలిసిందని ఆ రేడియో ఆరోపించింది

ప్రెసిడెంట్ జాన్సన్ వైఖరి

వియత్నాంలో శాంతి సాధనకు తమ శాయశక్తులా కృషిచేస్తున్నట్లు ప్రెసిడెంట్ జాన్సన్ నిన్న పేర్కొన్నారు

అమెరికా రాష్ట్రాల గవర్నర్ల వార్షిక సమావేశంలో ప్రెసిడెంట్ జాన్సన్ ప్రసంగిస్తూ ఈ విషయం ప్రస్తావించారు

వియత్నాం యుద్ధరంగం పరిస్థితిని గురించి పైఅధికారులు మండలి అధ్యక్షులు జనరల్ వీలర్ వివేకము అమెరికన్ అధికారులు శ్రద్ధగా పరిశీలిస్తున్నారు.

మూడు కమ్యూనిస్టు ఆయుధాల ఓడలు ముంచివేత

ఉత్తర వియత్నాం నుంచి దక్షిణ వియత్నాంలోని కమ్యూనిస్టులకు ఆయుధాలను తీసుకొనిపోతున్న మూడు ఉత్తర వియత్నాం ఓడలను అమెరికా దక్షిణ వియత్నాం నౌకా దళాలకు చెందిన నౌకాబృందం ముంచివేసింది

మరొక కమ్యూనిస్టు ఓడ తిరుగుముఖం పట్టింది

ఇంత సాహసోపేతమైన చర్య ఇంతకు పూర్వం దక్షిణ వియత్నాం తీరప్రాంతంలో జరగలేదు

టాన్‌సోన్‌హట్ విమాన స్థావరంపై మోర్టార్ కాల్పులు

వియత్కాంగ్ గెరిల్లాలు నిన్న ఉదయం సైగాన్ సమీపంలోని టాన్‌సోన్‌హట్ విమానాశ్రయంపై మోర్టార్ కాల్పులు జరిపారు

విమాన స్థావరంలో స్వల్పనష్టం సంభవించింది

విమానాశ్రయ మండలంలో ఉత్తర వియత్నామ్ ప్రారంభించనున్న ఎదురు దాడిలో బాంబరు విమానాలను వినియోగించే అవకాశం వుందని అమెరికన్ మిలటరీ ప్రధాన కార్యాలయం అధికారులు విశ్వసిస్తున్నారు.

భేసాన్ స్థావరంలో విమాన విధ్వంసక ఆయుధాలతో విమాన దాడులు జరిగిన పక్షంలో భేసాన్ స్థావరంనుంచి వీటిని ప్రయోగించవచ్చు

ఈ పరిణామం దృష్ట్యా అమెరికన్ విమానాలు ఉత్తర వియత్నాంలోని విమాన స్థావరాలపై తరుచుగా దాడులను జరుపుతున్నాయి

హ్యూ నగరం సమీపంలో 100 మంది మృతి

హ్యూ నగరం నుంచి వియత్కాంగ్ దళాలు సంహరించిన వందమంది ప్రభుత్వ అధికారుల సైనికుల మృతదేహాలున్న సమాధిని దక్షిణ వియత్నాం నౌకాదళ సైనికులు కనుగొన్నారు

ఎర్ ఫ్యూమ్ ఎదిరొని గియాహో ఐ దీవిలో ఈ గుహను కనుగొనడం జరిగింది

హెలికాప్టరు కూల్చివేత

విస్పైనిక మండలాలకు దక్షిణంగా అమెరికన్ హెలికాప్టరును ఉత్తర వియత్నాం దళాలు కూల్చివేసినవని హెలికాప్టర్‌లో 22 మంది అమెరికా సైనికులున్నారు

హెలికాప్టరులో వున్న 22 మందిలో ఒకరు మాత్రమే తీవ్రమైన గాయాలతో తప్పించుకొన్నట్లు అమెరికన్ మిలటరీ అధికారులు వెల్లడించారు

470 మంది అమెరికన్ సైనికుల మృతి

గడచిన వారంలో వియత్నాంలో 470 మంది అమెరికన్ సైనికులు మరణించినట్లు నిన్న ప్రకటించారు ఇంతకు పూర్వం వారంలో 543 మంది మరణించారు ఇంతకంటే హెచ్చు సంఖ్యలో మున్నెన్నడు అమెరికన్ సైనికులు మరణించలేదు

గడచిన వారంలో 769 మంది వియత్కాంగ్ ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్లు అమెరికన్ అధికారులు అంటున్నారు.

పీచు తివాసీలు

న్యూఢిల్లీ మార్చి 1—పీచు తివాసీల దిగుమతిపై ఆంక్షలను పశ్చిమ జర్మనీ ఒకటవ తేదీ నుండి పశ్చిమ జర్మనీ రద్దు చేస్తున్నది.

పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవహారాల మంత్రి జాన్‌కులాన్ ఈ విషయం నేడు సమితి వాణిజ్యం అభివృద్ధి మహాసభ ప్రతినిధుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు

జనపనార వంచులు కుఋమిషన్‌లు, టిను లలో భద్రపరచిన కూరగాయలు వండ్లు దిగుమతిపై ఇంతకుపూర్వం ఆంక్షలను తొలగించినట్లు ఆయన వివరించారు

అనుబంధం

విజయవాడ మునిసిపాలిటి ఋణం / రఖాస్తులు

1. ఏ ప్రయోజనంకొరకు ఋణం అవసరమైనది	రోడ్డులను వెడల్పు చేయుటకు మరియు రెండు రోడ్లను కలుపుట.
2. ఋణం విధులమంది ఈ పనిని నిర్వహించాలని సంకల్పించినదో మొత్తం పని లేదా అంతులో భాగం ఎస్టిమేటు	రు. 41020/-
3. అప్పు తేవాలని సంకల్పించిన మొత్తం	67-68 కు రు 36 000/-
4. ఏ ఫండ్ సెక్యూరిటీపై అప్పు తేవాలని సంకల్పించినది.	మునిసిపల్ కౌన్సిల్ జనరల్ ఫండ్
5. ఏ చట్టం క్రింద ఆ వడ్డీ విధించినది స్వీకరించినది లేదా ఉన్నద్దె వుండినది	ఎ. పి ఎం యాక్ట్ 1965
6. ఏ తేదీలోగా ఈ దబ్బు అప్పు తేవలసినది	31-3-68
7. వడ్డీ రేటుపై అప్పు తేవాలని సంకల్పించినది	ప్రభుత్వం నిర్ణయించిన విధంగా
8. ఎన్ని సంవత్సరాల కాలానికి డబ్బు అప్పు తేవలసినది మరియు దానిని తిరిగి చెల్లించే పద్ధతి	ప్రభుత్వం నిర్ణయించిన విధంగా
9. లోకల్ అథారిటీపై వున్న ఆర్థిక పరిస్థితి వివరాలు	ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు జతపరచబడినవి

(సం) కె మాధవరావు
సెక్రటరీ & స్పెషల్ ఆఫీసర్
విజయవాడ మునిసిపాలిటీ విజయవాడ

మునిసిపల్ ఆఫీసు విజయవాడ
తేది 27-2 1968

వీరవాసరం గ్రామ పంచాయతీ

పశ్చిమ గోదావరి జిల్లా

టెండరు నోటీసు

ది 14 3-68 సం॥ము తేది గురువారము సాయంకాలము 4 గంటల వరకు వీరవాసరం పంచాయతీ ఆఫీసులో పదరు పంచాయతీ కార్యనిర్వాహకాధికారిచేత ని అనుమతి పొందిన వారియొక్కచేగాని ఈ దిగువ చూపబడిన పనుల నిమిత్తం సీల్ వేసిన టెండరు తీసుకొనబడును ప్రతి టెండరుదారు పదరు ఆఫీసునందు దరఖాస్తు రెడీగా చూపబడిన డిపాజిట్టు చెల్లించిగాని చలానా మూలకముగా గానీ దాఖలు చేయవలెను పదరు టెండరు అదే రోజు సాయంకాలం 4 30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. పదరు ఇతర వివరములు పంచాయతీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును

వ నెం.	టెండర్ల వివరములు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన డిపాజిట్టు
1	వీరవాసరం పంచాయతీ ఏరియాలో వున్న పడమటి కాల్వపై పర్మనెంటు బ్రిడ్జికట్టుట—	రు 14000/	రు 700-00
2	వీరవాసరం ఆవాడు కమతాలపల్లి కాల్వపై పర్మనెంటు బ్రిడ్జి కట్టుట—	11000/	550 00
3	వీరవాసరంలోని కళింగల కాల్వపై పర్మనెంటుబ్రిడ్జి కట్టుట	5000/	250 00
4	వీరవాసరం పంచాయతీ ఏరియాలో బందిల దొడ్డిని నిర్మించుట	2600/	130-00

ఎ కృష్ణారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

తే 28 2 68

వీరవాసరం గ్రామపంచాయతీ

పశ్చిమ గోదావరి జిల్లా

టెండరు మరియు వేలము నోటీసు

వీరవాసరం గ్రామపంచాయతీ ఏరియాలో వారపు సంత మార్కెట్టు మరియు రోజువారీ మార్కెట్టులలో ని 1968 69 సం॥ వకు రుసుములు వసూలు చేసుకొను హక్కును మరియు పద్దిగూడెం రోడ్డుమీద, బాలేపల్లి చెర్వుగట్టు చుట్టూ వున్న కొబ్బరి చెట్ల ఫలసాయమును అనుభవించే హక్కును పంచాయతీ ఆఫీసులో 14 3-68వ తేదీ అనగా లక్ష్మీవారము ఉదయం 11.00 గంటల లగాయతు బహిరంగముగా వేలము వేయబడును మరియు ఈ దిగువ చూపిన అయిటములు సప్లయి చేయుటకు అదేరోజు సాయంకాలము 4 గంటలవరకు సీలు వేయబడిన టెండర్లు తీసుకొనబడును. పదరు వేలము మరియు టెండరు షరతులు పగటి వేళ ఆఫీసు పనివేళల యందు తెలుసుకొనవచ్చును

వ నెం.	వివరము	చెల్లించవలసిన డిపాజిట్
1	వీరవాసరం పంచాయతీ ఏరియాలో 1968-69 సంవత్సరంలో వారపుసంతలో రుసుములు వసూలు చేసుకొను హక్కు	500-0
2	వీరవాసరం పంచాయతీ ఏరియాలో 1968-69 సం॥ రోజువారీ మార్కెట్టులో రుసుములు వసూలు చేసుకొను హక్కు	100-0
3	వీరవాసరం పంచాయతీకి 1968 69 వ సం॥నకు నెం 1 కి కావలసిన తెల్ల కిరసనాయిలు సప్లయి చేయుటను గురించి నెం 1 కి కావలసిన డబ్బాలు 12	50-0
4	వీరవాసరం పంచాయతీకి 1968 69 వ సం॥నకు చెత్తబండికి కావలసిన ఎద్దును సప్లయి చేయుటకు	10-0
5	వీరవాసరం పంచాయతీకి 1968-69 వ సం॥నకు కన్సర్వెన్సీ సామానులు (Conservancy articles) సప్లయి చేయుటను గురించి	10-0
6	వీరవాసరం పంచాయతీ ఏరియాలో వున్న పద్దిగూడెం రోడ్డు ప్రక్కన వున్న మరియు బాలేపల్లి చెర్వు గట్టుచుట్టూ వున్న కొబ్బరి మొక్కల ఫలసాయమును 1968 69వ సం॥ము వకు అనుభవించుటకు	20-0

తేది 28 2-68

ఎ కృష్ణారావు.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

నంబర్ టెన్ కాల్చని వారికి మాత్రమే

ప్యాకెట్ తర్వాత ప్యాకెట్

సిగరెట్ తర్వాత సిగరెట్

ఈ ఏడు ప్రతి ఏడు

నంబర్ టెన్ పూర్తి విలువ నిస్తుంది —అంటాం మేము

'నమ్మేలా చేయండి!'—అంటారు మీరు

ఓ రెస్టారెంటుకు వెళ్లండి, రైలు ప్రయాణం చేయండి ఓ పల్లెకో, పట్నానికో వెళ్లండి. ధూమపానం చేసే వాళ్లు ఎంతో మంది కనిపిస్తారు ఉషారుగా వున్న వారిని వాళ్ల బ్రాండ్ ఏమిటో అడిగి చూడండి. పదింట పది మంది నంబర్ టెన్ నే కాలుస్తున్నామంటారు. మేమూ అలాగే అనుకుంటాం ఈ డాబులు, గొప్పలు, నమ్మకండి మా మాట వేదవాక్యం కాదు తెలిసినవారినే అడగండి.

నంబర్ టెన్ కాల్చే ఎవరినైనా) అడగండి

ముందుగానే చెప్తున్నాము వారికి అత్యంత ప్రియమైందంటారు. తన ప్రియమైన సిగరెట్ నంబర్ టెన్—పక్షపాతి

ఏ నంబర్ టెన్ సేల్స్‌మెన్‌నైనా అడగండి

మీరు వారినడిగితే అంతకే మరి చెప్ప పన్లేదు. వ్యాపారస్థులు కోరినన్ని నంబర్ టెన్ వస్తే రు.1000 100 పెట్టెలు ఇస్తారు వేరే పెట్టెలు కలవా చెప్తారు.

కిల్లీ కొట్టువానినీ అడగండి.

అన్ని వర్గం వారికీ నంబర్ టెన్ ఎంత ప్రియమైందో చెప్తారు. ఇతర బ్రాండులను అమ్ముతారు గనుక పక్షపాతి మాత్రం కాదు.

నంబర్ టెన్ పొగాకు పరిశీల వారిని అడగండి.

వారు పొగాకు వ్యాపారంలో అతి తెలివరులు. ప్రశస్తమైన వర్జీనియా పొగాకును ఎప్పు పరిపక్వమయ్యేవరకు ఎయిర్ కండిషన్డ్ గిడ్డంగులలో జాగ్రత్తగా వుంచుతారు. ఆ తరువాత ఎయిర్ కండిషన్డ్ ఫ్యాక్టరీలో పొగాకును బ్లెండు చేసి తయారు చేసిన సిగరెట్లను పాతి చేసి నంబర్ టెన్ అని మరా వక 100% చెప్పు. వెరసి మీరు కాల్చేలా ఎయిర్ కండిషన్డ్ గిడ్డంగులలో పదిల పరుస్తున్నారు. అందుకే నంబర్ టెన్ ప్రజాదరణ పొందింది అంటారు. అదే "తేలా రేలా" అంటారు.

మీరే ప్రశ్నించుకోండి స్వయం సంతృప్తి నిచ్చే మార్గం అదే. (మంచి సిగరెట్ కాల్చేవారికే సదా దాని బాగోగులు తెలిసేది.) నేడే ఓ ప్యాకెట్ కొని తనివి తీరా కాల్చి ఆనందించండి.



ACI-NTN 94/TE

ఆసుపత్రుల రోగులపై అభివృద్ధి లెవీ విధింపు

పరిశీలన బృందం సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 1— దేశంలో ఆసుపత్రుల సదుపాయాన్ని అభివృద్ధిపరిచేందుకు రోగులపై లెవీ విధించాలని ఆసుపత్రుల పరిస్థితి దర్యాప్తు బృందం సిఫారసు చేసింది.

ప్రస్తుతం ఆసుపత్రులలో వున్న 3,18,000 పడకలను 1971 నాటికి 4,20,000 లకు హెచ్చించాలని కూడా ఆ బృందం సూచించింది. 1976 నాటికి 6,30,000 పడకలసదుపాయాన్ని ఆసుపత్రులలో కల్పించాలని కూడా ఆ బృందం సూచించింది.

ఈ బృందం నివేదిక ప్రకారం సాలీనా ఒక పడకకు నాలుగువేల రూపాయలు వ్యయం కాగలదని. పెట్టుబడికింద ఒకపర్యాయం 15,000 రూపాయలు వ్యయపరచవలసి వుంటుందని వెల్లడయింది.

ఈ అంచనాల ప్రకారం 1971 నాటికి 4,20,000 పడకల ఏర్పాటుకు 40.8 కోట్లు అవసరమవుతుంది. దీనికి తోడు పెట్టుబడి కింద 168 కోట్ల రూపాయలు కూడ వ్యయం చేయవలసి వుంటుంది.

1976 నాటి లక్ష్యాన్ని సాధించడానికి 468.8 కోట్ల రూపాయలు పెట్టుబడి కింద అవసరమౌ. సాలీనా 125 కోట్ల రూపాయల వ్యయాన్ని భరించవలసి వుంటుందని ఆ బృందం నివేదికలో సూచించడం జరిగింది.

ఇంత పెద్ద మొత్తం పెట్టుబడిని రాష్ట్రం ఆదాయం నుంచి రాబట్టడం సాధ్యపడదని కూడా ఆ నివేదికలో వెల్లడించారు.

వైద్య సదుపాయాలు పొందడానికి అవసరమైన సొమ్ము చెల్లించగల వర్గాల నుంచి సొమ్ము వసూలు చేయాలని సిఫారసు చేశారు.

ఈ దిగువ సూచనలను ఆ నివేదికలో పేర్కొనడం జరిగింది.

బయట రోగులకు రోజుకు పదిపైసలు లెవీ విధింపు.

ఆసుపత్రిలో వున్న రోజుకు 25 పైసలు.

200 అంతకంటె హెచ్చు వేతనం పొందే వారిచే ఆహారం ఖర్చు చెల్లింపు.

అయిదువేలు అంతకంటె హెచ్చు ఆదాయాల ఆధారంలో సొమ్ము చెల్లింపు ప్రాతిపదికపై వైద్య సదుపాయం కలుగజేసే ప్రత్యేక వార్డుల ఏర్పాటు.

మైసూరులో విధించినట్లు ఆరోగ్య సెస్సు విధింపు.

జీవిత బీమా సంస్థనుంచి చెల్లింపులు.

ఎన్నిక చేసిన ప్రాంతాలలో ఆరోగ్య బీమా పథకాలను అమలు జరపాలని కూడా ఆ నివేదికలో సూచించారు.

గ్రామ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

(1 వ పేజీ తరువాయి)

హించాలని సంకల్పించినట్టు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియ జేశారు.

తృతీయ ప్రణాళిక ఆఖరు నాటికి విద్యుచ్ఛక్తి ఉత్పాదనశక్తి 292 మెగావాట్లు వుండగా అది ఇప్పటికి 592 మెగావాట్లకు పెరిగిందని ఆయన అన్నారు.

చర్చ ప్రారంభం

విద్యుచ్ఛక్తి శాఖ పద్దులపై నేడు అసెంబ్లీలో జరిగిన చర్చలో 'తెలంగాణాను రక్షించండి' అనే కొత్త నినాదం ఆవిష్కృతమయింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. నరసింగరావు పార్టీ, గ్రూపు విభేదాలను విస్మరించి తెలంగాణా సభ్యులందరూ తెలంగాణా అభివృద్ధికోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుచ్ఛక్తికి సంబంధించినంతవరకు ఆంధ్ర, తెలంగాణాల మధ్య వ్యత్యాసం ప్రతి సంవత్సరం పెరుగుతున్నదని. దానితో ఆ ప్రాంతం ప్రజలలో తీవ్రమైన ఆందోళన కలుగుతున్నదని ఆయన ఆరోపించారు.

ఈ విధంగా కొనసాగితే, ప్రత్యేక తెలంగాణాకు వివాదం బయలుదేరిన "తప్పేమి లేదు"ని ఆయన హెచ్చరించారు.

పంజాబ్, దేశ విభజనకు ముందు ఒక రీతి, తర్వాత మరొక రీతి రెండు పార్టీల విభజించబడిన ఉదంతాన్ని దేశం విస్మరించరాదని ఆయన అన్నారు.

డి ఎమ్ సభ్యుడు శ్రీ టి. వి. రాజన్ ఉపన్యాసముగిస్తూ అధికారం వికేంద్రీకరణంగా వెనుకబడిన ప్రాంతంలోని ప్రజలలో అసంతృప్తిని ఇలాగే పెరగనిస్తే, ఏదో ఒకనాడు పెద్ద ఆందోళనగా ప్రజ్వరిల్లగలదని హెచ్చరించారు.

శ్రీ ఆర్ మహానంద (డి.ఎమ్.) చర్చను ప్రారంభిస్తూ గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలను నిర్లక్ష్యంచేయడంపట్ల ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఒకవైపున వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి లభించకపోగా, మరొకవంక హెచ్చు మొత్తంలో విద్యుచ్ఛక్తిని "ఎయిర్ కండిషనర్ల"పై దుబారా చేస్తున్నారని ఆయన అన్నారు.

కాంగ్రెసు సభ్యుల తీవ్ర విమర్శ

చర్చలో పాల్గొన్న సభ్యులలో ప్రతిపక్షం కంటె కాంగ్రెసు సభ్యులే తీవ్రంగా విమర్శించారు.

శ్రీమతి టి. అనసూయ (కాంగ్రెసు) మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతాలలో గ్రామీణ విద్యుదీకరణ పథకంపై ప్రభుత్వం లాభనష్టాల దృష్టిని ప్రదర్శించడం 'షైలాక్' మనస్తత్వమని అన్నారు.

బడ్జెట్లో విద్యుచ్ఛక్తికి జరిగిన 30 కోట్ల రూపాయల కేటాయింపు చాలదని శ్రీ మహానంద అన్నారు.

ఎలక్ట్రిసిటీ బోర్డు మేనేజింగ్ బోర్డులో వ్యవసాయదారులకు తగిన ప్రాతినిధ్యం వుండాలని ఆయన సూచించారు.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్య క్రమం వుండాలని శ్రీ కె. ఈశ్వరరెడ్డి (మార్క్సిస్టు) సూచించారు.

పంచాయతి సమితులకు ఒకే మొత్తంగా విద్యుచ్ఛక్తి సప్లయిచేసి, ఉపయోగదారుల నుంచి సొమ్ము వసూలు చేసే బాధ్యత వారిపై మోపే విధానాన్ని శ్రీ జి. జంగారెడ్డి (జనసంఘం) వ్యతిరేకించారు.

విద్యుత్ బోర్డుకు, సమితులకు కూడా నష్టం రాగలదని ఆయన చెప్పారు.

శ్రీ పి. నరసింగరావు (కాంగ్రెసు) మాట్లాడుతూ, ప్రధానంగా తెలంగాణా నిర్లక్ష్యం చేయబడటాన్ని గురించి ప్రస్తావించారు.

30 కోట్ల రూపాయలకు మిగులుబడిన తెలంగాణా సొమ్మును తెలంగాణా ప్రాంతం లోనే విద్యుచ్ఛక్తికి వ్యయం చేయాలని ఆయన చెప్పారు.

మిగులు 70 కోట్ల రూపాయలకు పైగానే వుంటుందని ఆయన అధికారుల లెక్కలను ఉటంకిస్తూ ఆరోపించారు.

కొన్ని లెక్కలను ఇస్తూ ఆయన, గ్రామీణ విద్యుదీకరణ క్రమంలో ఆంధ్ర, తెలంగాణాల మధ్య నిష్పత్తి ద్వితీయ ప్రణాళికలో 4:1 వుండగా, మూడవ ప్రణాళికలో అది 6:1 అయిందని చెప్పారు.

ఆంధ్ర, తెలంగాణాల మధ్య విద్యుదీకరణ జరిగిన గ్రామాల సంఖ్యలో గల వ్యత్యాసం 418 అని ఆయన అన్నారు.

రాష్ట్ర విద్యామంత్రి తిరుపతి ప్రసంగం

అసెంబ్లీలో ఆరోగ్యశాఖామంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 1— రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు తిరుపతిలో కుటుంబ నియంత్రణ పథకాన్ని వ్యతిరేకిస్తూ చేసినట్టు చెప్పబడే ప్రసంగం గురించి నేడు శాసనసభలో వ్యత్యస్తవాద ప్రశ్న వచ్చింది.

శ్రీ బి. చిరంజీవరావు, శ్రీ టి.సి. రాజన్ లడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు జవాబు చెబుతూ తాను రాఘవులుతో ఆ విషయం గురించి మాట్లాడడం జరిగిందని, కుటుంబ నియంత్రణ పథకంపట్ల ఆయన ప్రాతికూల్యం వ్యక్తపరచలేదని అన్నారు. అప్పుడు శ్రీ రాఘవులు సభలో వున్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎదురుదెబ్బ కోరినప్పటికి శ్రీ రాఘవులు స్వయంగా పరిస్థితిని వివరించడానికి సిద్ధపడలేదు.

శ్రీ రాఘవులు స్వయంగా పరిస్థితిని వివరించవలసిందిగా కోరవలసిందని సభ్యులు స్పీకరుకు సూచించగా "నేను ఆయన ప్రసంగించడానికి అనుమతించడంలేదు" అని అన్నారు.

శ్రీ రాఘవులు ప్రసంగం కుటుంబ నియంత్రణ పట్ల ఆయన ప్రతికూలంగా వున్నారనే అభిప్రాయాన్ని కలుగజేసే వుండవచ్చునని ఆరోగ్య శాఖ మంత్రి అంగీకరించారు.

"కుటుంబనియంత్రణపట్ల ప్రతికూల భావంతో లేకపోతే ఆయన వ్యతిరేక వార్తను ఎందుచేత ఖండించలేదు" అని శ్రీ ఉశ్వారెడ్డి అడిగారు. ఈ సంఘటనపై కేంద్రమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పత్రికా గోష్టిని గురించి శ్రీ చిరంజీవరావు ప్రస్తావించారు.

ఇటీవల హైదరాబాద్లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి పత్రికా గోష్టిలో ప్రకటన చేసిన సంఘటనపై సాధారణ పరిస్థితిని వివరించడానికి గావుండదని శ్రీ పి.వి. నరసింహారావు అన్నారు.

శ్రీ రాఘవులు పరిస్థితిని స్వయంగా వివరించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి. శివా రెడ్డి సూచించారు.

స్పీకర్: ప్రసంగించడానికి నేను ఆయనకు అనుమతి ఇవ్వడంలేదు.

శ్రీ టి. నాగిరెడ్డి: పరిస్థితి వివరించడానికి ఆయన ఎందుచేత ముందుకు రావడంలేదు. దాని అర్థం తిరుపతి వార్త సరిఅయినదేనని.

శ్రీ జి. లచ్చన్న: శ్రీ రాఘవులు స్వయంగా వివరించవచ్చు. స్పీకర్: దానికి జ్ఞాపకముందో నాకు తెలియదు (నవ్వు). శ్రీ జి. లచ్చన్న: మౌనం అంగీకారమేనని పెద్దారేమో [illegible].

ఈ అంశంపై సభలో 15 నిమిషాల సేపు చర్చించిన తరువాత చర్చను కొనసాగించడం వాంఛనీయంకాదని స్పీకర్ అంటూ చర్చను ముగించారు.

బడ్జెట్టు సంగ్రహ స్వరూపం

	సవరించిన అంచనాలు 1967-68	బడ్జెట్టు 1968-69
	(కోట్ల రూపాయలలో)	
రెవిన్యూఖాతా ఆదాయం	2,571.90	2,728.49
రెవిన్యూఖాతా వ్యయం	2,484.81	2,622.57
పెట్టుబడిఖాతా ఆదాయం	1,727.69	1,656.97
పెట్టుబడిఖాతా వ్యయం	2,114.78	2,077.89
మొత్తం ఆదాయం	4,299.59	4,385.46
మొత్తం వ్యయం	4,599.59	4,700.46
నికరం లోటు	300.00	315.00

"ఉత్పత్తి పెంచడమే బడ్జెట్టు ప్రధాన లక్ష్యం"

ఆర్థిక మంత్రి శ్రీ మురార్జి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 — ఉత్పత్తి, ఎగుమతులు, పొదుపు పెంపకం, అభివృద్ధి కార్యక్రమాలు చురుకుగా కొనసాగాలన్నదే ఈ బడ్జెట్టు లక్ష్యమని శ్రీ మురార్జి దేశాయ్ స్పష్టంచేశారు.

పార్లమెంటుకు బడ్జెట్టును సమర్పించిన కొద్ది సేపటికి ఆలిండియా రేడియో విలేకరితో మాట్లాడుతూ ఎంతో రాబడి హెచ్చుగా వుండడం వల్ల కలిగిన లాభాన్ని చతుర్థ ప్రణాళికకు బలమైన ఆధారంగా రూపొందించడమే ఈ బడ్జెట్టు ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

శ్రీ దేశాయ్ ఇంకా ఇలా అన్నారు:

"ప్రస్తుతంవున్న ఎత్తుకాలం అభివృద్ధి కొనసాగాలి. దాదాపు పూర్తికావస్తున్న మేజర్ ఇరిగేషన్ పథకాలను పూర్తిచేయాలి. ఎరువుల ఉత్పత్తివంటి ప్రాధాన్యం గల పరిశ్రమలను ప్రారంభించాలి. ధరల స్థిరీకరణకు కృషిచేయాలి. ఇలా జరిగినప్పుడే చతుర్థ ప్రణాళిక మంచి వాతావరణంలో ప్రారంభం కాగలదు.

"ఈ చర్యలకు బలం చేకూర్చే నిమిత్తం జీవితావసర వస్తువులపై పన్ను విధించలేదు. అంతే కాకుండా పొదుపును ప్రోత్సహించడానికి పెన్షన్ పథకాలను ప్రవేశపెట్టాము. ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటల విషయంలో ఉత్పత్తిని పెంచడానికి కావలసిన చర్యలను అవలంబించాము. ఎగుమతుల అభివృద్ధికి పెక్కు చర్యలు గైకొన్నాము".

(మరికొన్ని బడ్జెట్ వార్తలు 8వ పేజీలో)

"కొత్తపన్నులవల్ల సామాన్యునికి ఇబ్బంది వుండదు"

ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారుల భావన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 —పోస్టల్ రేట్లలో హెచ్చింపు, బీడీల ధరలలో స్వల్పమైన పెంపు తప్పించి, ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రతిపాదించిన కొత్తపన్నులవల్ల సామాన్య మానవునిపై ఏవిధమైన భారంపడదని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు నేటి రాత్రి అన్నారు.

బీడీల ధర నూటికి ఒక పైస చొప్పున హెచ్చింపు వుంటుంది.

సిగరెట్ల విషయంలో కూడా పెంచిన సుంకం మొత్తంగా వినియోగదారునిపై పడినప్పటికి, ధరల హెచ్చింపు చాలా స్వల్పంగా వుంటుందని వారు అన్నారు.

సిగరెట్ల కంపెనీలు మొత్తం పెంపుదలను వినియోగదారుల పైకి నెట్టివేయకపోవచ్చునని, కొన్ని ప్రచలితమైన రకం సిగరెట్ల ధర పెరగవచ్చునని, అది కూడా చాలా స్వల్పమని, మిగిలినవాటి ధరలు పెరగవని వారు అభిప్రాయం వెల్లడించారు.

హైదరాబాద్ లో నటులచర్చా వేదిక

హైదరాబాద్, మార్చి 1— ఆంధ్ర ప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నటుల చర్చావేదిక కింద ఇటీవల కళాభవన్లో నేటి నటుల నటనను గురించి చర్చ జరిగినది.

సరయిన దర్శకత్వ అవకాశాలు లేక ముఖ్యంగా యువనటులు తమ నటనా సామర్థ్యాన్ని సక్రమంగా ప్రదర్శించలేకపోతున్నారని, ఈ లోటును తీర్చడానికి వారికి మంచి దర్శకుల ద్వారా శిక్షణపొందె వీలు కల్పించవలెనని చర్చలో పాల్గొన్న పెక్కు మంది సభ్యులు అభిప్రాయం వెలిబుచ్చారు.

చర్చా వేదిక కన్వీనరు శ్రీ ఎస్. రవీంద్ర రెడ్డి స్వాగతం చెప్పారు. నాట్యసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణ వ్యాసం చదివారు. శ్రీయుతులు పోతుకూచి సాంబశివరావు, ప్రభ శ్రీరామమూర్తి, డాక్టరు తోలేటి కనకరాజు, ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు.

రాజస్థాన్ ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ మధురదాస్ మథూర్ ఫిబ్రవరి 28 వ తేదీన అసెంబ్లీలో మాట్లాడుతూ, ప్రస్తుత సమావేశంలోనే మద్యనిషేధం బిల్లును ప్రతిపాదించనున్నట్టు తెలియజేశారు.

అమెరికా రెండు జాతులుగా చీలే ప్రమాదం

ప్రెసిడెంట్ కమిషన్ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 1— జాతి వివక్షత అమెరికాను రెండుగా విభజించగలదు.

శ్వేత, శ్వేతేతర జాతులుగా అమెరికా చీలిపోగలదని ప్రెసిడెంట్ నియమించిన కమిషన్ పేర్కొన్నది.

జాతి వివక్షతకు సంబంధించిన అన్ని విధానాలను రద్దుచేయాలని ఆ కమిషన్ సూచించింది.

జాతి కలహాలు జరిగిన సంవత్సరం ప్రజ్వరిల్లినట్టు ప్రజ్వరిల్లకుండా చేయడానికి పెద్దఎత్తున నిధులను వ్యయపరచి జీవన పరిస్థితులను మెరుగుపరచాలని కమిషన్ సిఫారసుచేసింది.

నెల్లూరు జిల్లాలో బౌద్ధారామం

ఇటీవల బయల్పడినట్టు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 1— నెల్లూరు జిల్లాలోని చందవరం గ్రామంలో శివాలయాన్ని, జగన్నాథపురం గ్రామంలో పురాతన బౌద్ధ ప్రాంతాన్ని కనుగొనడం జరిగినట్టు విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పురావస్తు శాఖ విభాగంవారు ఈ స్థలాలను కనుగొన్నారు. వీటికి పురావస్తుశాఖ, చారిత్రక ప్రాధాన్యం వున్నదని భావించడం జరిగిందని, కనుక వాటిని జాగ్రత్తగా పరిరక్షించాలని ప్రభుత్వం ప్రకటించినదని ఆయన చెప్పారు.

ఆ ప్రాంతంలో రెండు స్తూపాలు వున్నవి, మరొకటి బహుశా రాళ్ళలో వుండి వుండవచ్చు

మైసూరు బడ్జెటులో 11.98 కోట్ల మిగులు

బెంగుళూరు, మార్చి 1—మైసూరు ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే నేడు అసెంబ్లీలో 11.98 కోట్ల మిగులుతో 1968-69 బడ్జెట్టును ప్రతిపాదించారు.

వచ్చే సంవత్సరానికి 194.74 కోట్ల ఆదాయం రాగా, 182.76 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేసినట్టు శ్రీ హెగ్డే ప్రకటించారు.

పెట్టుబడి ఖాతా వ్యయం పోగా వచ్చే సంవత్సరాంతానికి 89 లక్షల మిగులు మాత్రమే వుండగలదని ఆయన చెప్పారు. కొత్త పన్నులు విధించడానికి సంకల్పించినట్టు ఆయన తెలియజేశారు.

ప్రభుత్వోద్యోగుల కరవు భత్యాన్ని పెంచిన ఫలితంగా అదనంగా అప్పులుగా ఎటువంటి కోట్లను బడ్జెట్టు అంచనాలలో చేర్చలేదని కూడా ఆయన చెప్పారు

ట్రాక్టర్ల ధరలు

న్యూఢిల్లీ, మార్చి 1— ట్రాక్టర్లకు హెచ్చు గిరాకీ వుండడం, రైతులకు ట్రాక్టర్లను సరసమైన ధరలకు సప్లయిచేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో తెలిపారు.

సకాలంలో ఆసుపత్రులకు మందుల సప్లయి

ప్రభుత్వం చర్యలు గైకొంటున్నట్టు అసెంబ్లీలో రాష్ట్రమంత్రి వివరణ

వైద్యశాఖ పద్దుకు శాసనసభ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1— ఆసుపత్రులకు సకాలంలో ఔషధాలు అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు గైకొంటున్నట్టు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు అసెంబ్లీలో వివరించారు.

వైద్యశాఖ పద్దుపై జరిగిన చర్చకు మంత్రి జవాబు చెబుతూ ఆరోగ్య శాఖ, వైద్యశాఖ డైరెక్టరేటులను విభజించడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెంపొందించడం జరిగిందని, ఏకాధిపత్యంకిందకు తీసుకురావడం జరిగిందని అన్నారు

మూజువాణి ఓటుద్వారా సభవారు వైద్యశాఖ పద్దును ఆమోదించారు.

ఆసుపత్రులకు సకాలంలో ఔషధాలను మెడికల్ స్టోర్సువారు ఎట్టి జాప్యం లేకుండా సప్లయి చేయగలరనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తపరచారు.

ఇట్టి చర్యను మెడికల్ స్టోర్సు గైకొనడంలో విఫలమైన పక్షంలో స్టోర్సుతో సంబంధాలను తెగతెంపులు చేసుకొని ప్రత్యామ్నాయ మార్గాలద్వారా ఔషధాల సప్లయికి అనువైన పద్ధతులను గురించి ప్రభుత్వం పరిశీలించవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు.

వైద్యసదుపాయాలలో కల్పనలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముఖ్యమైనదని ఆయన వివరించారు.

కుటుంబనియంత్రణ పథకం గురించి మంత్రి ప్రస్తావించి, దాని ప్రాధాన్యాన్ని సర్వత్రా గుర్తించడం జరిగిందని అన్నారు. అమెరికా కూడా కుటుంబనియంత్రణకు ప్రాధాన్యం ఇస్తున్నదని ఇది ప్రపంచ సమస్య అని ఆయన వివరించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం సెక్యులర్ కార్యక్రమమని అన్ని వర్గాలపై సమాన భారం వుంచుతుందని ఆయన అన్నారు.

కుటుంబ నియంత్రణకు ఆయుర్వేద ఔషధాల వినియోగం గురించి పరిశోధన జరుగుతున్నదని ఆయన అన్నారు. ఫలితాలు వచ్చే సంవత్సరంలో రావచ్చునని ఆయన అన్నారు.

ఆసుపత్రులలో నిపుణుల సంఖ్యను హెచ్చించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి వివరించారు.

కేరళ, మైసూరు, మహారాష్ట్ర సరిహద్దు వివాదం

లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 1— మహారాష్ట్ర మైసూరు, కేరళ సరిహద్దుల వివాదాన్ని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని నేడు లోకసభలో కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా తెలిపారు.

శ్రీ ఎ. బి. వాజ్పేయి అడిగిన ప్రశ్నకు ఆయన వ్రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయం తెలిపారు. తుది నిర్ణయం ఎప్పుడు జరిగేది చెప్పజాలమని ఆయన అన్నారు.

కోయంబత్తూరు విద్యార్థుల ఆందోళన విరమణ

మద్రాసు, మార్చి 1 — కోయంబత్తూరు సేలం విద్యార్థుల హిందీ వ్యతిరేకోద్యమ మండలి తన ఆందోళనను విరమింపుదల చేయడానికి నిశ్చయించింది.

ఈ మండలిలోని 15 మంది సభ్యులు నిన్నరాత్రి ఇక్కడ జనరల్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురైను కలుసుకుని చర్చలు జరిపారు. ఆ తర్వాత ఉద్యమాన్ని ఆపుదల చేయడానికి మండలి నిర్ణయించింది.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ ప్రస్తుత సమావేశంలో డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగగలదని ఫిబ్రవరి 29 వ తేదీ స్పీకర్ శ్రీ కె. పి. పాండే ప్రకటించారు.

రాజ్యసభలో గందరగోళం

సభ్యులమధ్య కార్యక్రమానికి సంబంధించిన వాగ్వాదం కారణంగా

న్యూఢిల్లీ, మార్చి 1— సభా కార్యక్రమాలకు సంబంధించిన విషయమై తీవ్ర వాగ్వాదం జరగడంవల్ల నేటి సాయంత్రం రాజ్యసభ వాయిదాపడడానికి దాదాపు అరగంట ఆలస్యమయింది.

సాయంత్రం అయిదు గంటల తర్వాత సభలో కూర్చోవడానికి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్గుప్తా నాయకత్వాన ప్రతిపక్ష సభ్యులు అసమ్మతి తెలిపారు.

నేడు అనధికార తీర్మానాల చర్చ రోజు కాను సమ్మతించిన పద్ధతిపై కార్యక్రమాన్ని నిర్వహించలేదని వారు అన్నారు.

అధ్యక్ష స్థానంలో అప్పుడు శ్రీ రామ్ నివాస్ మీర్ధా వున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తి క్షీణించేవిధంగా కేంద్రం తన అధికారాలను ఉపయోగించడాన్ని నిరోధించే చట్టబద్ధమైన నిబంధనను కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. ఎన్. భద్రం ఫిబ్రవరి 16వ తేదీన ప్రవేశపెట్టిన తీర్మానంపై సభలో చర్చ జరుగుతున్నది.

శ్రీమతి మంగ్లాదేవి తల్వార్ (కాంగ్రెసు) సాయంత్రం 4-10 గంటలకు చర్చ ముగింపు ప్రతిపాదన చేశారు. శ్రీమతి తల్వార్ పేరగల తీర్మానం ఎజెండాలో తర్వాతిదిగా వుంచవలసివుంది.

ఆమె తన తీర్మానాన్ని సాయంత్రం 4.40 గంటలకు ప్రవేశపెట్టవచ్చుననేదానిపై అంగీకారం కుదిరినమీదట, ఆమె తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు.

స్పెషల్ పోలీసుచే 26 క్వింటాల్స్ చక్కెర స్వాధీనం

హైదరాబాద్ లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1— బేగం బజార్లోని ఒక వర్తకుని ఇంటిలోను, దుకాణంలోను మొన్న బుధవారం ప్రత్యేక పోలీసు నేర పరిశోధక విభాగం వారు 26 క్వింటాల్స్ చక్కెర స్వాధీనం చేసుకొన్నారు.

వివిధ రేషన్ షాపుల పేరులమీద ఇవ్వబడిన 15 క్వింటాల్స్ చక్కెరను ఆ వ్యక్తి హైదరాబాద్ పంపిణీ ట్రేడింగ్ సొసైటీ నుంచి కొనుగోలుచేసి తన ఇంటికి తీసుకొని వెళ్ళాడని చెప్పబడుతున్నది.

సరుకును దిగుమతిచేస్తూ వుండగా పోలీసులు ఈ సరుకును స్వాధీనం చేసుకొన్నారు. దుకాణంనుంచి పది క్వింటాల్స్ దొరికింది.

చక్కెర, గోధుమ, పిండి, రవ్వ, మైదాలకు సంబంధించిన కోటా కార్డులను మరొకరి నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వివిధ రేషన్ షాపుల పేరుమీద ఈ కార్డులు జారీ చేయబడ్డాయి.

కేంద్ర, రాష్ట్రాల సంబంధాలు

రాజకీయ నాయకులు, ముఖ్యమంత్రుల సమావేశానికి శ్రీ భూపేష్గుప్తా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 1— కేంద్ర, రాష్ట్ర సంబంధాలను గురించి చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రులు, రాజకీయపక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్గుప్తా రాజ్యసభలో సూచించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. ఎన్. భద్రం తెచ్చిన ఒక తీర్మానంపై చర్చను తిరిగి ప్రారంభిస్తూ శ్రీ గుప్తా, కేంద్రం రాష్ట్రాల వ్యవహారాలలో జోక్యం చేసుకొనే తత్వం పెరిగిపోతున్నదని అన్నారు.

కనుక ఆర్థిక విషయాలలో వేగాక, రాజకీయ విషయాలలో కూడా రాష్ట్రాల అధికారాలను నిర్దేశించవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన అన్నారు.

తన వాదనను బలపరుస్తూ శ్రీ గుప్తా పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్, హర్యానాలలోని రాజకీయ పరిణామాలను ఉటంకించారు.

ఎగుమతుల ప్రోత్సాహం

న్యూఢిల్లీ మార్చి 1— ఎగుమతులకు ఉద్దేశించిన వస్తువుల విషయంలో నగదు రూపంలో ఇచ్చే సహాయాన్ని హెచ్చించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఎగుమతుల పెంపుదల జరిగిన సందర్భాలలోనే ఈ సదుపాయాన్ని కలుగజేస్తారు.

అస్సాం బడ్జెట్టు

13 కోట్ల లోటు

షిల్లాంగ్, మార్చి 1 — 1968-69 అస్సాం బడ్జెటును నేడు అసెంబ్లీలో ప్రతిపాదించడం జరిగింది.

ఈ బడ్జెట్టులో కొత్త పన్నులు విధించలేదు. మొత్తం 13.84 కోట్ల లోటు వుంటుంది.

ఎల్లందు సమితి ఉపాధ్యాయ సంఘం కొత్త కార్యవర్గం

హైదరాబాద్, ఫిబ్రవరి 29 — ఇటీవల ఎల్లందులో జరిగిన సమితి ఉపాధ్యాయుల సంఘం సర్వసభ్య సమావేశంలో సంఘం కొత్త అధ్యక్షునిగా కల్లూరిపట్టి సెకండరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ ఎ. సుదర్శనరావు ఎన్నికయ్యారు. సంఘం అధ్యక్షులు శ్రీ పి. జనార్దనరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సంఘం కొత్త కార్యవర్గానికి ఈ క్రింది వారు కూడా ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షుడు: శ్రీ బి. తిరుపతయ్య; కార్యదర్శి: శ్రీ ఎం. జానయ్య. సంయుక్త కార్యదర్శి: శ్రీ హెచ్. గోవిందరావు; ఆర్థిక కార్యదర్శి: శ్రీ ఎ. యోహాన్; ఫైనాన్స్ కమిటీ సభ్యులు: శ్రీ టి. వి. నిజాక్, శ్రీ జి. ఎమ్. వి. ప్రసాదరావు

డాక్టర్ మోడి నేత్ర శస్త్రచికిత్సలు

ప్రభుత్వం నిలిపివేయాలని అసెంబ్లీలో సభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1—డాక్టర్ మోడి నేత్రశస్త్రచికిత్స శిబిరాలను ప్రభుత్వం వెంటనే ఆపివేయాలని డి. ఎమ్. సభ్యుడు శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి సూచించారు.

వైద్యశాఖ పద్దులపై చర్చను ముగిస్తూ వైద్య శాస్త్రజ్ఞులు మూక ఉమ్మడి కంటి చికిత్సకు వ్యతిరేక అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్టు ఆయన చెప్పారు.

డాక్టర్ మోడి ఎటువంటి వైద్యశాస్త్రంలో రిజిష్టరు మెడికల్ ప్రాక్టిషనరు కాదని, ఆయన ఆయుర్వేదంలో రిజిష్టర్డ్ ప్రాక్టిషనర్ అని శ్రీ ఈశ్వరరెడ్డి పేర్కొన్నారు.

నేత్ర శస్త్రచికిత్సలు ఉచితంగా చేసేవాటిని నిర్వహించిన సంస్థల నుంచి డాక్టర్ మోడి 20 వేల రూపాయలు వసూలుచేశారని ఆయన ఆరోపించారు. డాక్టర్ మోడికి అమెరికా సహాయంచేస్తున్నట్టు శ్రీ ఈశ్వరరెడ్డి ఆరోపించారు

నిజాంపట్నం రేవు నిర్మాణం

దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరినట్టు మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1—రేపల్లె తాలూకా నిజాంపట్నం ప్రాంతంలో రేవు నిర్మాణం ప్రతిపాదనను గురించి దర్యాప్తు జరపవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కోట రామస్వామి నేడు అసెంబ్లీలో శ్రీ ఎ. భగవంతరావు ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

రేవు నిర్మాణం, రేపల్లె ప్రాంతంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికి వున్న అవకాశాలను గురించి సమాచారం సేకరించడం జరుగుతున్నదని మంత్రి అన్నారు.

స్పీకరుతో శ్రీ సి. వి. కె. రావు వాగ్వివాదం

హైదరాబాద్, మార్చి 1— స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డికి, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావుకు నేడు అసెంబ్లీలో కొద్ది వాగ్వివాదం జరిగింది.

ఒక అనుబంధ ప్రశ్నకు సంబంధించిన అంశంపై ఈ వాగ్వాదం తలెత్తింది. శ్రీ రావు వాదనను శ్రీ నాగిరెడ్డి సమర్థించారు.

ఖండసారికి లైసెన్సులు

చక్కెర ఫ్యాక్టరీలు వున్నచోట్ల మంజూరు చేయబోమని ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 1— సహకార ఫ్యాక్టరీ ప్రాంతాలలో ఖండసారి ఫ్యాక్టరీలను స్థాపించడానికి లైసెన్సులివ్వరాదని నిర్ణయించినట్టు నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలకు వచ్చిన నష్టాల గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి ప్రత్యుత్తరమిస్తున్న సందర్భంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం చేసుకొని ఈ విషయాన్ని తెలియజేశారు.

ప్రారంభంలో శ్రీ కె. ఎ. గంగాధర్, శ్రీ డి. సత్యనారాయణ అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సహకారమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి సమాధానమిస్తూ, నిజామాబాదు సహకార చక్కెర ఫాక్టరీకి 1964-67 సంవత్సరాలలో దాదాపు 33 లక్షల రూపాయల నష్టం వచ్చినట్టు తెలియజేశారు.

అధికమైన అప్పుల భారం, కనీసం పరిమితికంటె తక్కువగా చెరకు అందడం, చెరకు సప్లయి తక్కువగా వుండడం, ఖండసారి ఉత్పత్తిదారులనుంచి పోటీ. ఇవే నష్టాలకు కారణాలని మంత్రి వివరించారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి జవాబు చెబుతూ, రాష్ట్రంలోని సహకార చక్కెర ఫ్యాక్టరీల నిర్వహణ గురించి విచారణ జరపడానికి నియమించిన కమిటీ తన నివేదికను మార్చి నెలాఖరులోగా సమర్పించగలదని భావిస్తున్నట్టు చెప్పారు.

ఆముదాల వలస ఇండస్ట్రియల్ సొసైటీ

శ్రీ టి. సత్యనారాయణ, శ్రీ పి. పాలవెలి, శ్రీ పి. గున్నయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఆముదాలవలస కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ ఇండస్ట్రియల్ సొసైటీకి 1964 - 67 సంవత్సరాలలో దాదాపు 37.89 లక్షలపాటు నష్టాలు వచ్చినట్టు వెల్లడించారు.

శ్రీ పి. రామారావు, శ్రీ ఎ. మాధవరావు అడిగిన మరొక ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, కరీంనగర్ మార్కెట్ కమిటీ అధ్యక్షునిపై అవినీతి ఆరోపణలు వచ్చిన కారణంగా కమిటీని రద్దుచేసి, దర్యాప్తు జరుపుతున్నట్టు వెల్లడించారు.

మార్కెటింగ్ డైరెక్టరేట్

శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్య అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ మార్కెటింగ్ డైరెక్టరేట్ను వ్యవసాయ శాఖతో విలీనం చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు.

శ్రీ ఎం. వీరరాఘవరావు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తూర్పు గోదావరి జిల్లాలోని ప్రత్తిపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు 105 మంది సభ్యుల నుంచి 100 రూపాయల చొప్పున వసూలుచేసి, కొంతకాలం తర్వాత బ్యాంకిలో డిపాజిట్ చేసినట్టు తెలిపారు.

ఒక అనుబంధ ప్రశ్నకు జవాబుచెబుతూ సభ్యుల నుంచి సొమ్ము వసూలు చేసిన తర్వాత దాన్ని బ్యాంకిలో ఎంతకాలానికి డిపాజిట్ చేసినదీ తాను చెప్పజాలనని మంత్రి అన్నారు.

బుడాపెస్ట్లో కమ్యూనిస్టుపార్టీల మహాసభ

రుమేనియా నిష్క్రమణ

బుడాపెస్ట్, మార్చి 1— రుమేనియా ప్రతినిధివర్గం నిన్న రాత్రి ఉపసంహరించుకొన్నప్పటికీ ఇక్కడ కమ్యూనిస్టు, కార్మిక పార్టీల సంప్రదింపుల సమావేశం కొనసాగుతున్నట్టు నేడు వెలువడిన అధికార ప్రకటన తెల్పుతున్నది.

రుమేనియన్ కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం విచారకరమని కమ్యూనిస్టుపార్టీల సంప్రదింపుల మండలి పేర్కొన్నది.

"సామాన్య మానవునిపై అదనపు భారం"

కొత్త బడ్జెట్టు ప్రతిపాదనలపై పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుల వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 — పోస్టు కార్డులధర హెచ్చింపు, బాక్సెట్టుపై పన్ను హెచ్చింపువల సామాన్య మానవునికి భారం హెచ్చగలదని పలువురు పార్లమెంటు సభ్యులు నేడు బడ్జెటు ప్రతిపాదనలపై వ్యాఖ్యానించారు.

స్వల్పమైన చికిత్స మాత్రమే చేస్తున్నట్లు శ్రీ దేశాయి చేసిన వాదనను పార్లమెంటు సభ్యులు ఆమోదించలేదు ఇది చిన్న శస్త్ర చికిత్స కాదని, పెద్ద శస్త్ర చికిత్స అని సామాన్య మానవునికి ఎట్టి లాభం చేకూరదని పలువురు సభ్యులు అభిప్రాయపడినారు.

వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి ఆయన చేసిన ప్రతిపాదనలను, వార్షిక డిపాజిట్లును రద్దుచేసినందుకు పలువురు హర్షం వ్యక్తంచేశారు.

పెద్ద లోటును తీర్చడానికి శ్రీ దేశాయి చేసిన కృషిపట్ల కాంగ్రెసు సభ్యులు సానుభూతి వ్యక్తంచేస్తున్నారు.

మధ్యతరగతివారి ఆదాయాలపై కొన్ని పన్ను మినహాయింపులు ఇచ్చి వుండవలసిందని దాదాపు అన్ని పార్టీల సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

ఆచార్య రంగా వ్యాఖ్య

తలసరి ఆదాయంలో ఏమైనా పెరుగుదలవుంటే అది ఎక్సయిజ్ సుంకాలలో కలిసి పోగలదన్న భయాందోళనలను స్వతంత్ర పార్టీ నాయకుడు ఆచార్య రంగా వ్యక్తం చేశారు.

పోస్టు, టెలిగ్రాఫ్‌లపై అదనపు భారం అతిగావ్యత పెరుగుదలను అరికడుతుందని, కమ్యూనికేషన్‌లు, వ్యాపారం దెబ్బతినగలవని ఆయన వ్యాఖ్యానించారు.

"సామాన్య మానవునికి ఎట్టిమేలు చేకూరలేదు"

జనసంఘం నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయి ఈ క్రింది విధంగా అన్నారు: "కంపెనీలపట్ల అత్యంత ఉదారంగా వ్యవహరించిన శ్రీ మురార్జీదేశాయి, సామాన్య మానవునికి ఎట్టి ఉపకారం కలిగించలేదు."

కె. హనుమంతయ్య

కాంగ్రెసు పార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ కె. హనుమంతయ్య వ్యాఖ్యానిస్తూ ఎన్నుకుల గుంజేవాడుగా ప్రసిద్ధికెక్కిన శ్రీ దేశాయి ఇచ్చిన కొన్ని మినహాయింపులు అభ్యుదయకరంగా వున్నవని అన్నారు. పోస్టలు రేట్లను పెంచడం అత్యంత బాధాకరమైనదని ఆయన చెప్పారు. అయితే, దానికి కారణం తపాలా శాఖ సమర్థంగా పని చేయకపోవడమేనని ఆయన విమర్శించారు.

"సామాన్యునికి దెబ్బ"

సామాన్య మానవునికి మరొక దెబ్బ అని అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబసు వ్యాఖ్యానించారు.

బడ్జెటు మొత్తంమీద దానవానికి దగ్గరగా వున్నదని శ్రీ బలరాజ్ మధోక్ అన్నారు.

పొగాకు ఉత్పత్తులపై ఎక్సయిజ్ తగ్గించాలని ఆయన అన్నారు. పోస్టల్ రేట్లు పెంచడం అన్యాయమని ఆయన అన్నారు దానివల్ల సామాన్య మానవునిపై అధిక భారం పడినదని శ్రీ బలరాజ మధోక్ చెప్పారు.

"మధ్యతరగతికి దెబ్బ"

"పిల్లలకు, మధ్యతరగతి వారికి దెబ్బ" అని తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్యానించారు ఆర్థిక మంత్రి, పారిశ్రామికుల ఎడ్ల లాబీ జరిగినట్లు కానవస్తున్నది. ఆయన అన్నారు. ఈ బడ్జెటు ప్రతిపాదనల వల్ల పారిశ్రామికులకు లాభించగా, ఇతరులకు నష్టం వాటిల్లినదని ఆయన చెప్పారు

"అత్యంత నిరాశాజనకం"గా వున్నదని శ్రీ పి. కె. దేవ్ (స్వతంత్ర) వ్యాఖ్యానించారు, ధరలను తగ్గించడానికి ఎట్టి సూచనలు లేవని, ధరలు పెరగడానికి ఇది దారి తీయవచ్చునని ఆయన అన్నారు,

ఈ బడ్జెట్ వెనుకగల సాంఘిక, ఆర్థిక విధానాలు తనకు అర్థం కావడం లేదని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడు ఎస్. ఎన్. మిశ్రా చెప్పారు.

శ్రీ ఎల్. ఎన్. బిరా వ్యాఖ్య

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29 — వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎన్. బిరా వ్యాఖ్యానిస్తూ, ఎగుమతుల పెంపుకు ముఖ్యంగా దృష్టి పెట్టి ఆర్థిక మంత్రి గైకొనలేదని అన్నారు.

నానావాటికి మంత్రి చూపిన లోటు అసలు వుండదని, ఆహారధాన్యాల నిలువలకు 140 కోట్లు, రాష్ట్రాలకు ఋణాలుగా 223 కోట్ల రూపాయలు కేటాయించబడినవి వీటిని రెవిన్యూ ఖాతాల ఖర్చుగా పరిగణించడానికి వీలులేదని ఆయన అన్నారు.

"కంపెనీలకుసహాయం"

శ్రీ నంబూద్రిపాద్ వివరణ

త్రివేండ్రం ఫిబ్రవరి 29 — నేటి సాయంత్రం ప్రతిపాదించిన కేంద్రం బడ్జెటు సామాన్య ప్రజలపై విపరీత భారాన్ని మోపుతూ, కంపెనీలవంటి గొప్ప వర్గాలకు ఉపశమనం కలిగించిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు వ్యాఖ్యానించారు.

"పెద్ద లోటు"ను ప్రస్తావించి, శ్రీ నంబూదిపాద్ లోటు ఆర్థిక విధానం ఎప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేసే శ్రీ మురార్జీదేశాయి ఆ విషయంలో ఎంతో ఉదారంగా వ్యవహరించినట్లు కనపడుతున్నదని అన్నారు.

శ్రీ జె వి. సోమయాజులు వ్యాఖ్య

మద్రాసు, ఫిబ్రవరి 29 — కంపెనీలకు ఇచ్చిన సహాయం అతి స్వల్పం, నామ మాత్రం అయినదని పారిశ్రామికోత్పత్తులకు అత్యంత ప్రధానమైన పెట్టుబడుల పెంపుకు అది ఏ మాత్రం తోడ్పడదని మద్రాసు స్టాక్ ఎక్ఛేంజి మాజీ అధ్యక్షుడు శ్రీ జె వి. సోమయాజులు అన్నారు.

కంపెనీలకు చెప్పుకోదగ్గ సహాయం కల్పించకపోవడం నిరుత్సాహజనకంగా వున్నదని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తుల పెరుగుదలపై తనకుగల ఆశలపై ఆధారపడటం తప్ప ఆర్థిక మంత్రి ఆర్థిక పరిస్థితి మెరుగయ్యే ప్రత్యేక చర్యలు ఏవీ చెప్పలేదని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో వాణిజ్యవేత్త అభిప్రాయం

హైదరాబాద్ ఫిబ్రవరి 29 — పెద్ద పెద్ద మిత్రరాజ్యాలతో దౌత్య సంబంధాలను పటిష్టం చేసుకొనడంద్వారా రక్షణ ఖర్చును మూడు, నాలుగు వందల కోట్ల వరకు మంచిగా తగ్గించి లోటును నివారించి వుండవచ్చునని ప్రముఖ వాణిజ్యవేత్త, ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. లక్ష్మీ నరసు పేర్కొన్నారు.

జతీర్ ముల్లాని టుబాకో కంపెనీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం లాల్ కొత్త బడ్జెటు ప్రతిపాదనలపై వ్యాఖ్యానిస్తూ, సామాన్య మానవునిపై భారం తొలగలేదని పారిశ్రామికోత్పత్తుల పెంపుకు, ద్రవ్యోల్బణం నిరోధం, ధరల పెరుగుదల ప్రోత్సాహించటం వాటికి సంబంధించిన ప్రాథమిక సమస్యలు పరిష్కరించబడలేదని అన్నారు.

నానాటికి పెరుగుతున్న ప్రభుత్వ ఋణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 — గత మూడు సంవత్సరాలలోను ప్రభుత్వ ఋణం 3950 57 కోట్ల మేరకు పెరిగినట్లు నేడు పార్లమెంటుకు సమర్పించిన కేంద్రం బడ్జెట్టులో వెల్లడైనది.

1965-66లో ప్రభుత్వ ఋణం 8009 27 కోట్లవుండగా జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో అది 119 59 84 కోట్లకు పెరిగింది.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఋణం 1197 32 కోట్లకు పెరగవచ్చునని ఈ బడ్జెట్లో అంచనా వేశారు.

ఎమ్మిగనూర్ రిక్రియేషన్ క్లబ్‌కు చెందిన గెస్ట్‌హౌస్‌కు "పద్మశ్రీ" ఎన్. టి. రామారావు అధ్యక్షతన పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

నాల్గవ ఫైనాన్సు కమిషన్

శ్రీ మహావీర్ త్యాగి అధ్యక్షతన ఏర్పాటు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28 — కేంద్ర మాజీ పునరావాస శాఖ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి అధ్యక్షతన నియమించిన నాల్గవ ఫైనాన్సు కమిషన్ తన తాత్కాలిక నివేదికను సెప్టెంబరు 30 వ తేదీనాటికి సమర్పిస్తుంది.

ఈ కమిషన్‌లో రిజర్వు బ్యాంకి మాజీ గవర్నర్ శ్రీ పి. వి. భట్టాచార్య, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ ఎం. శేషాచలపతి, బొంబాయి యూనివర్సిటీ ఎకనమిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ డి. టి. లకడావాలా, గుజరాత్ ప్రభుత్వం మాజీ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. గిల్వానీ (కార్యదర్శి) సభ్యులు

ఈ కమిషన్ మార్చి 15 వ తేదీ నుంచి అధికారంలో వుంటుంది. ఈ మేరకు నోటిఫికేషను నేడు లోకసభకు సమర్పించారు.

ఈ కమిషన్ సభ్యులు 1969 జూలై 31 తేదీ వరకు పదవిలో వుంటారు.

రాజ్యాంగం 280 వ అధికరణ క్రింద ఈ కమిషన్‌ను నియమించారు. కేంద్రం పన్నులు, పౌర పరిపాలన, రక్షణ, సరిహద్దు భద్రత, తదితర వ్యయాలను పరిశీలనలోకి తీసుకొని ఈ కమిషన్ సిఫారసు చేస్తుంది.

ఈ కమిషన్ పరిశీలించవలసిన అన్ని రంగాలపైన 1968 సెప్టెంబర్ 30 వ తేదీ లోగా ఈ కమిషన్ తాత్కాలిక నివేదిక సమర్పిస్తుంది.

1969 జూలై 31 వ తేదీ నాటికి ఈ కమిషన్ తుదినివేదిక సమర్పిస్తుంది. ఈ నివేదిక 1969 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అయిదు సంవత్సరాల కాలం వరకు గల విషయాలను పరిశీలిస్తుంది.

షోలాపూర్ వద్ద రైలు ప్రమాదం

ఇద్దరు ప్రయాణీకులకు గాయాలు

హైదరాబాద్ ఫిబ్రవరి 29 — దక్షిణ మధ్య రైల్వేకోసం షోలాపూర్ డివిజన్‌లో మారూరి స్టేషన్ వద్ద ఈరోజు మద్రాసు-బొంబాయి ఎక్స్‌ప్రెస్ ఇంజన్, ఇంజన్ వెనుకగల ఒక పెట్టె పట్టాలు తప్పగా, సెకండ్ క్లాసు సీ ఎర్ కోచ్‌లో ప్రయాణం చేస్తున్న ఇద్దరు ప్రయాణీకులకు స్వల్పంగా గాయాలు తగిలాయి.

అదే ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న ఒక ప్రయాణీకుడు డాక్టర్ వారికి చికిత్స చేశారు తర్వాత వారిని అదనంగా చికిత్స నిమిత్తం రైల్వే వైద్యాధికారులు షోలాపూర్ తీసుకొని వెళ్లారు.

వారికి షోలాపూర్‌లో చికిత్స చేసి పంపివేశారు

ఈ ప్రమాదం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగలేదు. ప్రమాదం కారణం గురించి దర్యాప్తు చేస్తున్నారు.

ఫతేసింగ్‌కు స్వల్పంగా గుండెపోటు

అమృతసర్, ఫిబ్రవరి 29 — అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్‌కు నిన్న బుద్ధపూర్ (గంగానగర్)లో స్వల్పంగా గుండె పోటు వచ్చింది. ఆయనను వెంటనే అమృతసర్ ఆస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు ఆయనను పరీక్షించి కనీసం 15 రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు.

నంద్యాల సమితి సమావేశం

నంద్యాల, మార్చి 1 — స్థానిక పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ బి. ఎం. ఇసిరెడ్డి అధ్యక్షతన జరిగినది, కుటుంబనియంత్రణ విషయంలో ఈ సమితిలో ఇంతవరకు జరిగిన కృషిని సమీక్షించారు.

గ్రామాలలో గ్రామస్థాయి కార్యకర్తలు, ఉపాధ్యాయులు కలిసి ప్రచారంచేసి ప్రతి గ్రామంలో కనీసం నెలకు మూడు కేసెక్కు అవసరమని చేయించవలెనని తీర్మానించారు.

బి. డి. ఓ. శ్రీ పుల్లారెడ్డి అధ్యక్షతన కుటుంబ నియంత్రణ గురించిన గోష్టి జరిగినది, వేసక్టమీ ఆపరేషన్లు చేయించు కొన్న కొందరు పురుషులు బాధలకు లయ్యారన్న విషయం చర్చకువచ్చినది ఆరోగ్యానికి వేసెక్టమీకి సంబంధంలేదని డాక్టర్లు స్పష్టంచేశారు.

మార్కాపురం, మార్చి 1 — గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న పలకల పరిశ్రమలలోని కార్మికులుగతనెల 20 వ తేదీనుంచి బేషరతుగా తిరిగి పనులలోకి ప్రవేశించిన ఫలితంగా పనులు యథాతథంగా జరుగుతున్నాయని పలకల ఎగుమతిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ పరుచూరి చిన్నపాలంకయ్య తెలియచేశారు

నెల్లూరు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి

ఏకగ్రీవంగా కొందరు డైరెక్టర్ల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, మార్చి 1 — స్థానిక కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి డైరెక్టర్లుగా ఈ కింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయారు:

శ్రీయుతులు యెరువ నాగరెడ్డి (దర్శి), గాదిరాజు సింహాద్రిరాజు (కందుకూరు), కొడూరు ప్రవీణాచలరెడ్డి (కొవూరు) పెళ్ళూరు చంద్రశేఖరరెడ్డి (నెల్లూరు) ఆంధ్ర చెంగారెడ్డి (ఉదయగిరి), ఇటూరు వెంకయ్య (ఆత్మకూరు) పల్లంరెడ్డి చంద్రశేఖరరెడ్డి (గూడూరు) నూపుల వెంకటరత్నం నాయుడు (రాపూరు), తాటుకొండపాటి వెంకయ్య (వెంకటగిరి), చింతంరెడ్డి వెంకురెడ్డి (ఉదూము). ("బి గ్రూప్ లో"), దువ్వూరు బలరామరెడ్డి (మైపాడు). (ఏ గ్రూప్ లో), దువ్వూరు వీరరాఘవరెడ్డి (తుమ్మలపెంట), ("ఈ గ్రూప్ లో").

ఆనం వెంకటరెడ్డి (నెల్లూరు), వల్లభరెడ్డి సుబ్బారామరెడ్డిగార్లు (వ్యక్తిగత వాటాదారులలో ఫిక్సెడ్ డిపాజిట్ల) డాక్టరు జె నారాయణయ్య (నెల్లూరు), జఫీర్ అహ్మద్, (నెల్లూరు) షేవాల్ దర్లలిలాల్కర్)

మిగిలిన వాటాకోసం ఎనిమిదవ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

జాయింటు రిజిస్ట్రార్, ఎలక్షన్ ఆఫీసరు శ్రీ కె. సూర్యనారాయణ నామినేషన్లను స్వీకరించారు

చీపురుపల్లి, పొందూరు ప్రాంతాలలో నీటి కొరత

జిల్లా కలెక్టరుకు విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, మార్చి 1 — చీపురుపల్లి తాలూకా, పొందూరు సబ్ తాలూకా రాజాంపేట నుంచి ఆంధ్ర యంగ్ ఫార్మర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీ బి. వెంకటేశ్వరరావు, శ్రీమతి బుర్రా కమలమ్మ ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రిని కలుసుకొని, చీపురుపల్లి తాలూకా పొందూరు సబ్ తాలూకాలలో గల దుర్భిక్ష పరిస్థితులను తెలియజేస్తూ మెమోరాండం సమర్పించారు.

చీపురుపల్లి, పొందూరు తాలూకాలు మెట్టప్రదేశాలు కావడంచేత గత రెండేండ్లుగా సకాలంలో వర్షాలు లేక పంటలు పోయి ప్రజల నిత్య జీవితానికి కూడా చాలా బాధ పడుతున్నారని, ఈ స్థితిలో చాలామంది ఋణాల వాయిదాలు, భూమిశిస్తు వసూలు చేయడానికి ఉద్యోగులు ప్రజలను వత్తిడి చేస్తున్నారని, ఈ దుర్భిక్ష పరిస్థితులలో ప్రజలు చెల్లించలేక బాధపడుతున్నారని, దానిని నిలుపు చేయించవలెనని వారు విజ్ఞప్తి చేశారు.

నీటికోసం ప్రజలు ఇప్పుడే ఇబ్బందిపడుతున్నారని, రాబోయే ఎండలు ముదిరితే నీరు పూర్తిగాలేక ప్రజలు బాధపడవలసి వస్తుందని. అందుచేత ప్రజలను ఈ పరిస్థితులనుంచి కాపాడడానికి ఎవర్ డ్రిల్లింగ్ మెషీనరీని వెంటనే సంపరాచేసి చీపురుపల్లి తాలూకాలో నిలయిన్న గొట్టపు బావుల త్రవ్వకానికి ఏర్పాటు చేయవలెనని వారు కోరారు.

కలెక్టరు శ్రీ శాస్త్రి వారి నివేదికను సావధానంగా చూచి, తప్పకుండా తగిన సహాయం చేస్తామని వాగ్దానం చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో విశ్వహిందు పరిషత్తుశాఖ స్థాపన

శ్రీకాకుళం, మార్చి 1 — అఖిల భారత విశ్వహిందు పరిషత్తు ఆంధ్రశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎర్ర రామారావు ఇటీవల శ్రీకాకుళం వచ్చి శ్రీ కోదండరామస్వామి కోవెలలో శ్రీ పుల్లెల ఎర్రరామయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిపారు. జిల్లా విశ్వహిందు పరిషత్తు తరఫున శ్రీ యర్రంసెట్టి సూర్యప్రకాశరావు స్వాగతం చెప్పారు. స్థానిక సబ్-జడ్జి శ్రీ జోషీ హిందు సాంప్రదాయాన్ని, సంస్కృతిని ప్రతి ఒక్కరు శ్రద్ధతో కాపాడుకోవలసిన తరుణం వచ్చినదన్నారు.

జిల్లాలో విశ్వహిందుపరిషత్తుశాఖ శ్రీ టి. పిల్లాద్రిరావు అధ్యక్షులు, శ్రీ టి ఎల్ కుమార గుప్త ఉపాధ్యక్షులు, ఇంకా కొందరు పెద్దలతో స్థాపించారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో కంచీపురంలో కేన్సర్ వ్యాధి నివారణ కేంద్రాన్ని ప్రయోగాత్మకంగా స్థాపించుటానికి మద్రాసుప్రభుత్వం సంకల్పించింది.

అధిక భూమిశిస్తు చట్టానికి నిరసన

రైతులకు చిత్తూరు జిల్లా స్వతంత్రపార్టీ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

చిత్తూరు, మార్చి 1 — ఇటీవల ఇక్కడ జిల్లా స్వతంత్రపార్టీ కార్యకర్తల సమావేశం ప్రెసిడెంటు శ్రీ పి. వెంకటకృష్ణయ్యనాయుడు అధ్యక్షతన జరిగినది. ప్రభుత్వ భూమిశిస్తు హెచ్చింపు శాసనాన్ని ప్రతిఘటించవలెనని, శిస్తులు కట్టకుండా తమ అభ్యంతరాలను తాలూకా తహశీల్దారుకు తెలియజేయవలెనని రైతాంగానికి సమావేశం విజ్ఞప్తి చేసినది,

శ్రీయుతులు నడిగడ్డ నరసింహారావు, పి. వెంకటకృష్ణయ్యనాయుడు, శ్రీనివాసులునాయుడు కె. శిద్దయ్య, రాష్ట్రపార్టీ సహాయ కార్యదర్శి పి. వి. సద్దయ్యమూర్తి ప్రభుత్వ విధానాలను విమర్శించి, పార్టీని పటిష్ఠపరచుకోవలసిన ఆవసరాన్ని తెలిపారు.

ఆయుర్వేద ఫార్మశీలకు సుగంధ ద్రవ్యాలు

సరఫరాకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

రాజమండ్రి మార్చి 1 — ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మశీల సంఘం సర్వసభ్యసమావేశం మొన్న ఇక్కడ డాక్టరు బోడూరి శివరామారావు ఇంట జరిగినది. సర్వశ్రీ కవిరాజమోహన్, పుండపల్లి కృష్ణమూర్తి, ద్విభాష్యం కాశీవిశ్వనాథం, చిన్నం సత్యనారాయణరెడ్డి, సూరి లక్ష్మీనరసింహమూర్తి, నాయుడుగోపాలం కింతంశెట్టి ఉప్పుకర్ణరావు, జి వి రెడ్డి తదితరులు హాజరయారు. ప్రెసిడెంటు శ్రీ ద్విభాష్యం వెంకట సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

ఆయుర్వేద ఔషధాలకు ఉపకరించే ఇంగిలీకం, పాదరసం, రసకర్పూరం, పచ్చకర్పూరం, దాల్చినచెక్క, లవంగాలు, వాము, పిప్పరమెంటు పువ్వులను సంఘసభ్యులకు సరఫరా చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆయుర్వేద ఫార్మశీలలో తయారయే ఔషధాల ప్రచారంలో డ్రగ్గు, మ్యాజిక్ రెమిడీస్ అబ్జెక్షనబుల్ అడ్వర్‌టైజ్‌మెంటు చట్టాన్ని అనుసరించి ప్రచారం చేసుకొనే తొర్డులు, కేరళలోని ముద్రించబడిలో గల లోపాలను ప్రభుత్వం డ్రగ్గు ఇన్‌స్పెక్టర్లు సంఘానికి తెలిపి తద్వారా ఫార్మశీలలో క్రమశిక్షణ ఏర్పాటుకు అవకాశం కల్పించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ డ్రగ్గు కంట్రోలరును కోరుతూ కూడా వీరు తీర్మానించారు.

ఆహారధాన్యాల దిగుమతికి రు. 122.74 కోట్లు

కొత్తబడ్జెటులో కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 — 1968-69 కొత్త బడ్జెటులో ఆహారధాన్యాల దిగుమతికి రవాణా ఖర్చులతో సహా 122.74 కోట్ల రూపాయలు కేటాయించారు.

1967-68 బడ్జెటులో ఆహారధాన్యాల దిగుమతికి 102 66 కోట్లు కేటాయించగా, ఖర్చు 172 84 కోట్ల రూపాయలు అయింది.

1967-68లో 110 లక్షల టన్నులఆహారధాన్యాలను దిగుమతి చేసుకోనగా, వచ్చే ఏడాదిలో 75 లక్షల టన్నుల ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వుంటుంది

ఎరువుల దిగుమతికి 267.72 కోట్ల రూపాయలు కేటాయించారు. గత సంవత్సరం ఇందుకు 220 కోట్ల రూపాయలు వ్యయమైనది.

గత ఏడాది ఆహారపదార్థాలు, ఎరువుల దిగుమతికి మొత్తం 392 కోట్లు కాగా, వచ్చే ఏడాదికి 390 కోట్లు కేటాయించారు.

నౌకాదళం ప్రధాన అధికారి హోదా అడ్మిరల్‌గా పెంపు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29 — నౌకాదళం ప్రధానాధికారి హోదాను వైస్ అడ్మిరల్ నుంచి అడ్మిరలకు రేపటి నుంచి పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

సైనిక, వైమానిక దళాధిపతుల హోదాల పద్ధతిలోనే ఈ హోదా కూడా ఇకమీదట వుంటుందని నేటి సాయంత్రం వెలువడిన ఒక అధికార ప్రకటనలో వివరించారు

దీనితోపాటు సైన్యంలో అయిదుమేజర్ జనరల్ పదవులను లెఫ్టినెంట్ జనరల్స్‌కు, పది బ్రిగేడియర్ల పదవులను, మేజర్ జనరల్స్‌కు, 15 కర్నల్ పదవులను బ్రిగేడియర్ల స్థాయికి 25 లెఫ్టినెంట్ కర్నల్ పదవులను కర్నల్ స్థాయికి కూడా పెంచారు

ఆర్థిక మంత్రిచే ఫైనాన్సు బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 — ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో లాంఛనంగా 1968 సంవత్సరం ఫైనాన్సు బిల్లును ప్రవేశపెట్టారు.

రాబడి పన్ను చట్టం నిబంధనలలో కొన్నింటిని సంస్కరించ, క్రమబద్ధం చేయాలని కూడా ఈ బిల్లు ద్వారా సూచించడం జరిగింది.

వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు, రిజిస్టరుకాని సంస్థలు, ఇతర కంపెనీయేతర టాక్సుపేయర్ల విషయంలో స్వార్జిత, సంపాదితేతర ఆదాయాల విషయంలో సర్‌ఛార్జిని వసూలు చేయబోరు.

అయితే, లక్ష రూపాయలకు పైగా ఒక మొత్తంలో వుండే ఆదాయాలపై ఆదాయపు పన్ను ప్రాథమిక రేట్లను పెంచుతారు.

1,00 001 రూపాయల నుండి రు2,00 000 మొత్తంపై ప్రస్తుతం వసూలు చేసే 60 శాతం నుంచి ఆదాయపు పన్ను రేట్లను 70 శాతానికి పెంచారు. రెండు లక్షలకు పైబడిన మొత్తం విషయంలో 75 శాతం పెంచారు.

పన్నుల ప్రతిపాదనల సంగ్రహస్వరూపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29 — ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభకు సమర్పించిన బడ్జెటులో పన్నుల ప్రతిపాదనల సంగ్రహస్వరూపం ఇది:

ప్రత్యక్ష పన్నులు

వార్షిక డిపాజిట్లపథకం రద్దు: లక్షపైబడి 2.5 లక్షల వరకు ఆదాయం వచ్చే వారిపై రాబడి పన్ను 65 నుంచి 70 వంతులకు, 2.5 లక్షలకు పైబడి ఆదాయంపై పన్నును నూటికి 75 వంతులను పెంచాలని సంకల్పించారు.

స్వార్జిత, స్వార్జితంకాని ఆదాయాలపై సర్ ఛార్జి రద్దు, బేసిక్ ఇన్‌కమ్ టాక్సులో నూటికి పది వంతులపై ప్రత్యేక సర్‌ఛార్జి కొనసాగుతుంది.

1969-70 నుంచి సంపద పన్ను రేటు పది నుంచి 20 లక్షల సంపదపై రెండు నుంచి 2.5 వంతులకు, 20 లక్షలపై బడితే రెండున్నర నుంచి మూడు వంతులు పెరుగుతుంది.

కార్పొరేషన్ టాక్సు డివిడెండ్‌టాక్సు రద్దవుతుంది. 1969-70నుంచి కంపెనీ లాభాలపై సర్‌టాక్సు నూటికి 35 నుంచి 25వంతులకు తగ్గుతుంది.

వ్యవసాయ పరికరాలు తయారుచేసే కంపెనీలపై పన్ను తగ్గుతుంది

నూటికి 35 వంతుల మేరకు ఇచ్చే డెవలప్‌మెంట్ రిబేట్‌ను ఇకముందు వంటకు వినియోగించే నూనెల ఉత్పత్తిదారులకు కూడా వర్తింపచేస్తారు.

పరోక్షపు పన్నులు

చాక్లెట్లు, ఎంబ్రాయిడరీ, ఉక్కు సామగ్రి, దాల్డా, ట్రాన్సిస్టర్, లెదర్ క్లాత్‌పై వివిధ దశలలో ఎక్సయిజ్ సుంకాలు విధిస్తారు.

ముడిపొగాకుపై ఎక్సయిజ్ డ్యూటీని నూటికి పది వంతులు పెంచుతారు, జనుముఉత్పత్తులపై ఎక్సయిజ్ సుంకాన్ని టన్నుకు 175 నుంచి 250కి పెంచారు.

రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషన్లపై సుంకాలు నూటికి 20నుంచి 30 వంతుల వరకు పెరిగాయి

అల్యూమినియంపై సుంకం టన్నుకు 150 రూపాయలు తగ్గుతుంది.

కస్టమ్స్ సుంకాలు :

విదేశీ మద్యం దిగుమతి సుంకం సీసాకు తొమ్మిది రూపాయలు పెరుగుతుంది, కెమికల్స్, ప్లాస్టిక్స్ దిగుమతి సుంకం నూటికి 50 నుంచి 60 వంతులకు పెరుగుతుంది. పోస్టల్ రేట్లు పెరుగుదలవల్ల మొత్తం సంవత్సరంలో 24.7 కోట్ల రూపాయల మేరకు ఆదాయం లభిస్తుంది.

పల్లెలు : బస్తీలు

నంద్యాల : కర్నూలుజిల్లా ఆత్మకూరు రీడింగ్ రూంలో రాయలసీమ ఆదిమనివాసుల సమాజం ప్రెసిడెంటు శ్రీ జి ఇ. బహద్దూర్ అధ్యక్షతన నాలుగవ తరగతి ఉద్యోగులు సమావేశమై ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: అధ్యక్షులు : శ్రీ జి. నాగన్న, ఉపాధ్యక్షులు : శ్రీ ఎస్. ముద్దుజ. కార్యదర్శి : శ్రీ వెంకటరమణయ్య మరి అయిదుగురు కార్యవర్గం సభ్యులు,

* * *

స్థానిక పీపుల్సు అసోసియేషన్ కార్యాలయంలో రైతు సభను మునిసిపల్ వైస్ చైర్మన్ అధ్యక్షతన మొన్న జరిపారు. అదనపు భూమి పన్నును వ్యతిరేకిస్తూ, రెవిన్యూ అధికారులు పన్నులను వసూలు చేయడం విరమించాలని శ్రీయుతులు ఎం. వెంకటయ్య, బొకల సుబ్బయ్య కె. వి. నారాయణ, ఎర్రజ్వాల లక్ష్మణ ప్రసంగించారు, శ్రీ బి. నరసింహులు వందన సమర్పణం చేశారు.

* * *

స్థానిక శ్రీ కాశికాంబ దేవస్థానంలో ఇటీవల శ్రీ వీరపనేని జగన్నాథ భాగవతారు 20 రోజులపాటు సంపూర్ణ భారతం హరికథా కాలక్షేపం జరిపారు. చివరి రోజున ప్రజలకు అన్నదానం చేశారు శ్రీయుతులు బొల్లెద్దుల నరసింహులు, పోకల సుబ్బయ్య, జి మిట్ట రాయుడు సహకరించారు. దేవాలయ ధర్మకర్తలు ఎక్కువ కృషిచేశారు.

షత్తూరు : స్థానిక హయ్యర్ సెకండరీ పాఠశాల సారస్వత సంఘం ఆధ్వర్యాన ఇటీవల డాక్టరు శ్రీ కె. ఎస్. రత్నం అధ్యక్షతన ఉపన్యాసకుడు శ్రీ మహమ్మద్ దాలికి ఉపన్యాసం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామమూర్తిశాస్త్రులు స్వాగతం పలికారు. లలిత కళాసమితి కార్యదర్శి శ్రీ శ్రీనివాసులు పుష్పమాలాంకృతులను గావించారు. కవిని శ్రీ వేదాల గోపించయ్య శ్రీ "కేశవ" ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు కవిని తగు రీతిన గౌరవించి వందన సమర్పణం కావించారు.

హుజూరునగరు : స్థానిక వాణిజ్యవేత్త శ్రీ అద్దంకి పాండయ్య ఆధ్వర్యాన ఇటీవల నాలుగు రోజులపాటు "ఉపన్యాస చక్రవర్తి" ఉమా మహేశ్వర నందీశ్వరులు హిందూమత పతనం, దాని పునరుద్ధరణకు హిందువులు చేయవలసిన కర్తవ్యం, ఆలయాలు, భగవద్గీత ప్రాముఖ్యత, హిందు మతస్థులు దేశసమైక్యతకు తోడ్పడే విధానం వివరించారు.

కోరుకొండ : శ్రీరంగపట్నం అవతార్ మెహెరబాబా సెంటరువారు అధ్యక్షుల శ్రీ తవకాం అప్పారావు ఆధ్వర్యాన శ్రీ బాబా 74 వ జన్మదినోత్సవం సందర్భంగా పేదవారికి అన్నదానం చేశారు.

కోదాడు : పంచాయతీ సమితిలో మహిళామండలులు గత పది నెలలుగా పొదుపు ఉద్యమం కార్యక్రమంలో ప్రశంసనీయమైన పాత్రను నిర్వహించారు. ఇప్పటి వరకు 150 మంది మహిళలు తపాలా కార్యాలయాలలో సి.టి.డి. ఎకౌంటులను తెరచి నెలకు రు 950 లు పొదుపు చేస్తున్నారు. ముఖ్యంగా కోదాడు, పడిగూడెం మహిళలు అధిక స్థానాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో తగిన శ్రద్ధవహిస్తున్న ముఖ్య సేవిక శ్రీమతి. కృష్ణకుమారిని అధికారులు, సమితి అధ్యక్షులు అభినందించారు.

మాడుగుల : మొన్న ఇక్కడి జన సంఘం వారు సమావేశమై దీనదయాళ్ ఉపాధ్యాయ మృతికి సంతాపం తెలుపుతూ, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయన మృతికి కారణభూతులను కఠినంగా శిక్షించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీరంపట్నం : పంచాయతీలో అన్ని రోడ్లు ఎన్నడు నూటికి నూరుపాళ్ళు పరిశుభ్రమయ్యాయి. మహేంద్రవాడ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. ఎస్. మూర్తి కృషితో శ్రద్ధగా పనులు చేశారు.

ఆకాశవాణి

ఆదివారం, మార్చి 3

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, ఉదోదయం. 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు. 6.55 ఏరామసంగీతం, 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులోవార్తలు, 3.00 [illegible]. సా॥ 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు. 6.15 సంప్రదాయ భజన, 6.30 ఉభయకుశలోపరి ఉత్తరాలకు జవాబులు 6.45 వెలుగుబాట, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు. 7.45 సరసవినోదిని - సమస్యాపూరణం, 8 00 చిత్ర తరంగిణి. 8.15 ఈనాటి మధ్యతరగతి పాత్ర, 8.25 ఏరామ సంగీతం, 8.30 గాత్రం, 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 ఢిల్లీనుంచిరిలే. 9.45 వీణ, 10.35 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం. మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 గాత్రం. మ॥ 12.30 కార్మికులకార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, 2.00 చిత్రసీమ, 2.1 బాలవినోదం, 3.00 [illegible]. సా॥ 5.55 స్థానికప్రకటనలు, 6.00 ఆంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు 6.25 ముఖ్యప్రకటనలు, ఏరామసంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట, 7.30 లలితసంగీతం 7.45 పుస్తకసమీక్ష, 7.55 ఏరామసంగీతం, 8.10 ఏరామ సంగీత. 8.15 ఈ మాసపు పాట, 8.20 ఎగరవాణి, 8.30 చిత్రసీమ, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 9.45 విజయవాడ రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రపట్‌పే, 2.10 ఉర్దూలో వార్తలు 2.20 సుగం సంగీతం, 2.30 బచ్చోం కేలియే. రా॥ 8.30 ఏ బార్. 9.00 సుగంసంగీత్ 9.15 ఉర్దూలో వార్తలు, 9 30 ఉర్దూ కార్యక్రమం 10.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం 6.30 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన 6.40 ఆంగ్లంలో వార్తలు 6.45 బజారు ధరలు. 6.55 వాద్యసంగీతం 7.30 చిత్రగానం. 8.00 మెల్లిసై. 8.15 గాత్రం. 10.30 మధురగీతం 10.55 ఆంగ్లంలో వార్తలు మ॥ 12.00 గాత్రం, 12.30 సూర్యకాంతి. 1.00 వీణ 1.20 వాద్యగోష్టి, 1.45 చిత్రగానం, 3.00 మీరు కోరిన పాటలు. 3.30 నాటి సా॥ 5.30 చిత్రగానం, 6.00 ఏరామసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ ప్రత్యేక ప్రకటనలు, 6.30 వాద్య సంగీతం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.00 గాత్రం, 8.45 రేడియో న్యూస్‌రీల్. 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 వీణ, 11.00 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 ఇతర కార్యక్రమం, 7.30 మద్రాసు వలె, 8.10 ఆంగ్లంలో వార్తలు. 8.45 ఆటవిడుపు, 9.30 శాకరంగం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 6.00 అంగ్లములో వార్తలు. 6.05 మద్రాసు వలె, 7.00 తెలుగులో వార్తలు, 8.45 ఇతర ప్రాంత సంగీతం 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

నంద్యాల మునిసిపాలిటీ

వేలము నోటీసు

1968-69వ సంవత్సరము నంద్యాల మునిసిపాలిటీకి సంబంధించిన ఈ క్రింద కనబర్చిన అంశములకు సంబంధించిన రుసుము వసూలుచేసికొను హక్కులు బహిరంగముగా 12-3-68 వ తేదీ ఉదయము 10-30 గంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద వేలము వేయబడును. వేలమునకు సంబంధించిన ఇతర షరతులు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

	ధరావత్తు
1. దిన కూరగాయల మార్కెట్టు	రు. 300/-
2. వంత మార్కెట్టు (వారపు మార్కెట్టు)	200/-
3 మాంసపు మార్కెట్టు	100/-
4 జంతు వధశాల	100/-
5. మూలసాగరం కూరగాయల మార్కెట్టు	10/-
6 నూనెపల్లి కూరగాయల మార్కెట్టు	...
7 ఎందిపెంట నూనెపల్లిలో ఏరుకొను హక్కు	10/-
8 ఎందిపెంట మూలసాగరములో ఏరుకొను హక్కు	...
9 నూనెపల్లిలో పేడ ఏరుకొనుహక్కు	...

వగైరాలు పైవాటికి సంబంధించిన నియమములు, డిపాజిటులు మొదలగునవి నోటిఫికేషనులో నమోదు పరచబడినది.

(సం) వై. వి. రమణారెడ్డి,
27-2-68 సెక్రటరీ.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకమునకు

50H. P. రష్యన్ ట్రాక్టరు మంచికండిషన్‌లో వున్నది సామానుతో అమ్మబడును,
కె ఆర్. మోహన్,
పరిటాల నందిగామ తాలూకా.

సవరణ

బంటుమిల్లి పంచాయితీ

బంటుమిల్లి పంచాయితీయొక్క టెండరు, వేలము ప్రకటన ది 27-2-68 వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రకటించబడిన అందులో తెల్పిన టెండర్లు, వేలముపాటలు జరుపు తేది 14-3-68 కాకుండా సదరు టెండరు, వేలముపాటలు ది 16-3-68 వ తేదీన జరుగునని గమనించవలసినదిగా తెలియ పర్చడమైనది

ఎం. యాం. సూర్యనారాయణమూర్తి బి.ఎ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

మండపాక గ్రామ పంచాయతీ

తణుకు తాలూకా మండపాక గ్రామ పంచాయితీలో సత్యవాడ డ్రైన్‌పై పక్కా వంతెన కట్టుటకు సీలు టెండర్లు ది 8-3-68 తేదీ మధ్యాహ్నం సాయంకాలం గం 3 00ల వరకు పంచాయితీ ఆఫీసరుగారిచే స్వీకరించబడును. అదే రోజు సాయంకాలము 3 30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షమున టెండర్లు తెరువబడును మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

పని పేరు సత్యవాడ డ్రైన్‌పై R. S. NO 403 వద్ద మైలు 4-3లో పక్కా వంతెన కట్టుట

ఎస్టిమేటు: మొత్తం రు. 13500/-
ధరావత్తు రు. 675/-

(జి ఎస్ రామారావు)
ది 27 2 68 స్పెషల్ ఆఫీసరు.

2 వ వారం

ప్రథమంగా నాగేష్ ద్విపాత్రాభినయంతో

యస్ యస్ ప్రొడక్షన్స్

అనుభవించు రాజా అనుభవించు



క్రీడాభిరామం

వెలింగ్టన్ క్రికెట్ టెస్టు:

ఇండియాచే ఐదు వికెట్లు నష్టానికి 200 పరుగులు

వెల్లింగ్టన్, మార్చి 1— ఇండియా, న్యూజిలెండు జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టులో నేడు రెండవ రోజున ఆట ముగిసే సమయానికి ఇండియా అయిదు వికెట్ల నష్టానికి 200 పరుగులు సాధించింది.

న్యూజిలెండు జట్టు తన తొలి ఇన్నింగ్సులో మొత్తం 186 పరుగులు సంపాదించింది.

లంచ్ విరామ సమయానికి ఇండియా స్కోరు ఒక వికెట్ నష్టానికి 29 పరుగులు.

అంతకుముందు న్యూజిలెండు జట్టు తన తొలి ఇన్నింగ్సులో 186 పరుగులు సాధించి ఆలౌట్ అయింది. ఇండియా జట్టు టీ విరామ సమయానికి మూడు వికెట్ల నష్టానికి 131 పరుగులు సాధించింది.

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్ మార్చి 1— ఇక్కడ జరుగుతున్న టాటా గోల్డ్ కప్ ఫుట్‌బాల్ పోటీలో నిన్న మొదటి క్వార్టర్ ఫైనల్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు 2-0 గోల్సు తేడాతో వైజాగ్ డివిజన్ ఎలెవెన్‌ను ఓడించి సెమీ-ఫైనల్సులో ప్రవేశించింది.

రైల్వే అవుట్ జావర్ నైజాంక్లబ్ ప్రదర్శించింది. ప్రతి అర్ధభాగంలో ఒకటి చొప్పున రెండు గోల్సును సంపాదించారు.

పొన్నూరులో కిరోసిన్ కొరత

పొన్నూరు, మార్చి 1— ముఖ్యంగా ఈ ఏరియాలో కిరసనాయిల్ విస్తృతంగా దొరకడంలేదు. ఇంకొంతకాలంలో అంతకు కిరసనాయిల్ రాదని హోల్‌సేల్ డీలర్లు చెప్పారు. మార్కెట్టులో లీటరు రూపాయకు దొరుకుతున్నది.

రేపల్లెలో కూడా కిరోసిన్ దొరకడం లేదు.

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట, మార్చి 1— గత పది రోజులుగా ఇక్కడ కిరసనాయిల్ కొరత ఏర్పడినది. కిరసనాయిల్ వాడకందార్లు ఇబ్బందికి గురవుతున్నారు.

ఈతచెట్లు గీతకు అదనపు పన్ను

హైకోర్టుచే ప్రభుత్వం ఉత్తర్వు కొట్టివేత

హైదరాబాద్, మార్చి 1— కల్లు గీతకు సరికవచ్చే ఈతచెట్లపై పన్ను హెచ్చిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు చెల్లనేరదని సవాల్ చేస్తూ దాఖలు చేసిన 191 రిట్ పిటిషన్‌లను మొన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎ.డి.వి. రెడ్డి స్వీకరించి, ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేశారు.

1967 జులై 1వ తేదీ నుండి వివిధ సమయాలలో జరిగిన వేలంపాటలలో ... పాల్గొని ... పొందారు. అన్ని సమయాలలో అంగీకరించిన ధరావతులను చెల్లించారు.

ఒక చెట్టుపై పన్ను రు. 6.68 7.76 వరకు పెంచుతూ 1967 ఆగస్టు 28 వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

ఈ ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని, ఇది తమ ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నదని, ఆ రేట్లు విధించడానికి ప్రభుత్వానికి ఎటువంటి శాసన అధికారం లేదని దరఖాస్తుదారులు తమ పిటిషన్లలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) ఆబ్కారీ చట్టంలోని నిబంధనల పరీక్షన వలన తెలుస్తున్నదని న్యాయమూర్తులు వెల్లడించారు. అధికారం నిరంకుశంగా ... అది చట్టవిరుద్ధం ...

అధికారాన్ని వినియోగించవలసిన ... టెండర్ పద్ధతిలో ... వారి అభిప్రాయమిచ్చారు.

హైదరాబాద్ వద్ద కేబుల్ ఫ్యాక్టరీ సంస్థాపన

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్ మార్చి 1— ఇండియా ప్రభుత్వం రెండవ టెలి కమ్యూనికేషన్స్ కేబుల్ ఫ్యాక్టరీని హైదరాబాద్ సమీపాన చర్లపల్లిలో నెలకొల్పడానికి నిర్ణయించినట్లు నిన్న అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీ సంస్థాపనకు పదికోట్లు ఖర్చు అవుతుంది.

ప్రయివేట్ అభ్యర్థులకు 8వ తరగతి పరీక్ష

హైదరాబాద్, మార్చి 1— ప్రయివేట్ అభ్యర్థులకు ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్షను ఏప్రిల్ నాల్గు నుంచి ఆరవ తేదీవరకు నిర్వహించనున్నట్లు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

జల్లికాకినాడ హత్యల కేసులో ముద్దాయికి ఉరిశిక్ష

(ఆంధ్రజ్యోతి విలేకరి)

తాడేపల్లిగూడెం, మార్చి 1— ఇక్కడికి సమీపానవున్న జల్లికాకినాడలో ఇటీవల నిద్రిస్తున్న ఇద్దరు వృద్ధాంగనలను హత్యచేసి దొంగతనం చేసిన నేరారోపణకు ఆ గ్రామానికి చెందిన అయినవిల్లి సుబ్బారావును సెక్షన్ 302 380 భారత శిక్షాస్మృతి క్రింద విచారించి జిల్లా జడ్జి శ్రీ పి. గురుమూర్తి నేరస్థునకు ఉరిశిక్ష విధించారు.

చోరీ ఆస్తిని గణపవరం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సుబ్బారాజు స్వాధీనం చేసుకొని కోర్టుకు పెట్టారు.

పశ్చిమ గోదావరిలో మశూచి వ్యాప్తి

తాడేపల్లిగూడెం మార్చి 1— పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా చోట్ల మశూచికం ప్రబలినట్లు, కొన్ని గ్రామాలలో మరణాలు కూడా సంభవిస్తున్నట్లు తెలుస్తున్నది.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీవారు టీకాలు వేస్తున్నారు.

విపణివీధి

విజయవాడ మార్చి 1—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రామ్	500.00
10 గ్రాములు	6.05

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	490.00
పాలకొల్లులో	470.00
అమలాపురంలో	460.00

ధాన్యం (కొత్తవి)

అక్కుళ్ళు	34.50
వెంకన్నలు	41.25

బియ్యం (కొత్తవి)

అక్కుళ్ళు	72.89
వెంకన్నలు	86.42

అపరాలు

కందులు	115 00
మినుములు	101.?0
పెసలు	160 00
శనగలు	140 00
వేరుశనక్కాయ	82 80
వేరుశనగ పప్పు	125 00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్ మార్చి 1— శ్రీ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. ఫోన్ నెం. (43939)

[ధరలు 100 కిలోలకు]

వనస్పతి	130 00	184 00
పిరశనగపప్పు	230 00	240.00
ధనియాలు	115.00	120.00
ఇలాచికాయ	92 00	95 00
ఎక్కు గోధుమలు	108.00	110.00
శనగపప్పు	184 00	185.00
తెల్లజొన్నలు	70 00	80.00
ఎర్ర జొన్నలు	53.00	62.00
పచ్చ జొన్నలు	63.00	64.00
మొక్క జొన్నలు	68 00	71.00
సజ్జలు	60.00	62 00
వ... మూనె	26 00	—
ఆముదాలు	110.00	113.50
ప్రత్తిగింజలు	50.00	53.00
కందులు	115.00	125.00

ఇందుపల్లిలో రెండుసార్లు గడ్డివాములు దగ్ధం

గురజాడ, పెంజెంద్రలో కూడా

ఎలిగొప్పులు, మార్చి 1— కృష్ణాజిల్లా ... సమితి ఇందుపల్లిలో గతనెల 17, 27 వ తేదీలలో అగ్నిప్రమాదాలు సంభవించాయి. మొదటిసారి 20 ఎకరాల వరిగడ్డి వాము, రెండవసారి 30 ఎకరాల వరిగడ్డి వాము దగ్ధమయ్యాయి. మొత్తం సుమారు నాలుగు వేల రూపాయలమేరకు ఆస్తి నష్టం జరిగినదని అంచనా వేశారు.

గురజాడ

ఉయ్యూరుకు చేరువలోగల గురజాడలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించినందున అయిదు ఎకరాల వరిగడ్డివాము పరకువాము పీకి అయినది. సుమారు ఎనిమిది వందల రూపాయల మేరకు నష్టం వాటిల్లినదని అంచనాగా తెలుస్తున్నది.

పెంజెంద్ర

కృష్ణా జిల్లా పామర్రుకు సమీపానగల పెంజెంద్రలో అగ్నిప్రమాదం సంభవించి ఎనిమిది ఎకరాల వరిగడ్డివాము దగ్ధమై సుమారు ఎనిమిది వందల రూపాయల నష్టం వాటిల్లినదని తెలియవచ్చినది.

గుడివాడ అగ్నిమాపక దళాధికారి శ్రీ ఎం. గోపాలకృష్ణయ్య తమ సిబ్బందితో హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు.

పంచాయతీలకు కొత్త సర్పంచ్‌లు

మంగళగిరి, మార్చి 1— ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో మెల్లెంపూడి పంచాయతీకి సర్పంచ్‌గా శ్రీ దుబ్బ మల్లి రత్నారెడ్డి యిన్నట, పంచాయతీకి సర్పంచ్‌గా ... రాఘవయ్య ఎన్నికయారు.



'తెలివిగల' క్రొత్త

AEI DOC 80 స్టార్టాక్ స్టార్టరు

ఈ క్రొత్త కాంటాక్టరు స్టార్టరు యొక్క సాటిలేని ప్రధాన లక్షణం దాని 'ఆరోచన శక్తి'. దీని అర్థం ఇది తాత్కాలికంగా, ప్రమాదం లేని మోటరు లోడును శాశ్వతమైన ప్రమాదకరమైన ఓవర్‌లోడ్ నుంచి తెలుసుకోగలదు.

తాత్కాలికమైన ప్రమాదం లేని ఓవరులోడ్? దీనిని స్టార్టరు పోనిస్తుంది — నిరాటంకంగా మోటరు పనిచేస్తుంది (పనిచేయు కాలం నష్టపరచదు, ఉత్పత్తికి తరుగు లేదు) శాశ్వతమైన ఓవరులోడ్? మోటరు వేగంతగ్గించి, స్టార్టరు దానిని తగులబెడదు.

ఇతర సాటిలేని లక్షణములు 1 అంతర్మార్పు ఒక దానిచే అయిదింటిని పనిజేయుచుంది. 2 సింగిల్ ఫేజింగు రక్షణ 3 ఓవరులోడ్ రక్షణ. 4 పరిసరోష్ణగతా పరిహారకము 5 స్వాభావిక వోల్టేజి రక్షణ. 6 పెంపొందింపబడిన కాంటాక్టరు డిజైను

డైరెక్టు ఆన్ లైను, గరిష్టమైన హార్సు పవరు 7 5

భారతదేశంలో సర్వాధిక విక్రయం గల స్టార్టరు

AEI

అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

హెడ్ ఆఫీసు క్రౌన్ హౌస్, 13 రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1

బెంగుళూర్ బొంబాయి కోయంబత్తూర్ హైదరాబాద్, జలంధర్, కాన్పూర్, మద్రాసు నాగపూర్ న్యూఢిల్లీ

79SATL

ఆంధ్ర ప్రదేశ్ స్టాకిస్టులు: [illegible] & కో, హైదరాబాద్ ... & కో ... విజయవాడ ... & కో, గాంధీనగర్ ... నెల్లూరు ... & జనరల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బొబ్బిలి ... ఇంజనీరింగ్ కో ... వెంకటరమణ ఎలెక్ట్రికల్స్ ... శ్రీ రామా మోటార్స్ & జనరల్ స్టోర్సు ... అనంతపురం ... & కో. ... దక్కన్ ఎలెక్ట్రిక్ స్టోర్సు 5.1.756 ... హైదరాబాద్ ... భారత్ ఎలెక్ట్రిక్ కో. ...

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers, Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao

ఆత్మీయుల మధ్య విరబూసిన రాగాను రాగాలను రసవత్తరంగా చిత్రించిన మనోజ్ఞ చిత్రం.

మార్చి 9

ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల

ఆజేమ్ ఆర్ట్సు

తల్లి ప్రేమ

మాటలు... భమిడిపాటి రాధాకృష్ణ
సంగీతం... సుదర్శనం
పాటలు... కొసరాజు, సి.నారాయణరెడ్డి, దాశరథి
ఛాయ... బాలకృష్ణ

దర్శకత్వం: శ్రీకాంత్

నిర్మాత: M. ఆజేమ్

CH.E.PRASAD

పూర్ణా రిలీజ్

NAVARANG